


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## ఆర్టీసీ స్పెషల్ ఛార్జీలు ఉండవ్

సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త చెప్పింది. పండుగ రద్దీ వేళ ఎలాంటి అదనపు ఛార్జీలు విధించబోమని స్పష్టం చేసింది. ఇది పండుగ కానుక అని వెల్లడించింది. 5

## కొత్త వెలుగులు నింపాలి



- రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు భోగి శుభాకాంక్షలు



సంక్రాంతి ముగ్గులతో అలరారుతున్న తెలుగు లోగిళ్లలో భోగి పండుగ జరుపుకుంటున్న ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. దేదీప్యమానంగా వెలిగే భోగి మంటలు కొత్త వెలుగులు తేవాలని ఆకాంక్షించారు. ఆశావహ దృక్పథంతో సాగే మీ ఆలోచనలు సాకారానికి అండగా ఉంటా. భోగ భాగ్యాలతో తులతూగాలని కోరుకుంటూ అందరికీ భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరం

### పాల్గొన్న నారా, నందమూరి కుటుంబాలు

### పోటీలను తిలకించిన సీఎం చంద్రబాబు, లోకేష్

ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబసభ్యులతో కలిసి నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, బ్రాహ్మణి, నందమూరి కుటుంబసభ్యులు పాల్గొన్నారు. చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఆటలపోటీలను ఆసక్తిగా తిలకించారు. మనవడు దేవాన్ష్ స్నేహితులతో కలిసి క్రీడల్లో పాల్గొనడం చూసి మురిసిపోయారు. 3







## చిత్తూరుకూ సంజీవని



- డిజినెర్వ్ సేవలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- నారావారిపల్లెలో స్కిల్ కేంద్రం, అభివృద్ధి పనులు
- పండుగ వేళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

2

సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమైన ప్రాజెక్టులకు ప్రారంభించడంతో పాటు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ డిజినెర్వ్ సెంటర్ సేవలను ప్రారంభించారు. నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువు సహా మరో 4 చెరువులకు నీటిని తరలించే పనులకు శంకుస్థాపన చేశారు.

## ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



- ఆదర్శ నాయకుడు సూర్యనారాయణ
- ముఖ్యమంత్రి చంద్రబాబు
- కుటుంబసభ్యులకు ఫోన్‌లో పరామర్శ

5

## సార్లంకపల్లె ప్రమాదంపై చంద్రబాబు సమీక్ష

- ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలి
- బాధితులకు అండగా నిలవాలని ఆదేశం
- ఆధార్, కీలక పత్రాల జారీకి సూచనలు

5



## రాష్ట్రానికి రూ.567 కోట్ల గ్రాంట్

- ఆరోగ్య రంగానికి ఆఖరి విడత విడుదల
- 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నిధులు
- కూటమి ప్రభుత్వ కృషికి కేంద్రం గుర్తింపు
- పూర్తిస్థాయిలో నిధులు పొందిన మూడవ రాష్ట్రం
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం

8



వైద్య ఆరోగ్య రంగం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేసిన కృషికి కేంద్ర గుర్తింపు లభించింది. ఐదవ..ఆఖరి విడతగా రూ.567.40 కోట్ల గ్రాంటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రాష్ట్రానికి విడుదల చేసింది. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగానికి 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన మొత్తం రూ. 2,600 కోట్ల గ్రాంట్‌ను పొంది..ఆ నిధులను పూర్తిస్థాయిలో పొందిన మూడవ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య మంత్రి సత్య కూమార్ యాదవ్ కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్

- తెలుగు ప్రజల మధ్య చిచ్చుకు కుట్రలు
- హైదరాబాద్‌లో ఆస్తుల రక్షణ కోసం జగన్ దోస్తీ
- కరపత్రికల్లో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం
- రాష్ట్రం నాశనానికి కంకణం కట్టుకున్నారు
- స్వార్థ రాజకీయాలు..డ్రామాలు మానుకోవాలి
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు
- ఎన్జీటీ అడ్డుకున్నప్పుడు ఎందుకు క్లియర్ చేయలేదు
- రూ.1000 కోట్లు పెద్దిరెడ్డి దోచుకున్నారు
- ఓడించినా ఆ రెండు పార్టీలకు బుద్ధి రాలేదు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ధ్వజం

8




తెలుగు రాష్ట్రాలు నాశనం కావాలన్నదే వైసీపీ, బీఆర్ఎస్ లక్ష్యమని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ధ్వజమెత్తారు. తెలుగు ప్రజలను రెచ్చగొట్టేలా రాయలసీమ లిఫ్ట్ డ్రామా పేరుతో చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టారు. వారి కరపత్రికలు నమస్తే తెలంగాణ, సాక్షిలో అల్లుతున్న బాగోతాన్ని బట్టబయలు చేశారు.

చైతన్యరథం

# చిత్తూరుకూ సంజీవని





చిత్తూరు(చైతన్యరథం): సంక్రాంతి సంబరాల్లో పాల్గొనేందుకు నారావారిపల్లెకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమైన ప్రాజెక్టులకు ప్రారంభించడంతో పాటు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేశారు. ముందుగా ప్రజారోగ్య ప్రాజెక్టు సంజీవనిని చిత్తూరు జిల్లాకు విస్తరిస్తూ డిజినెర్వ్ సెంటర్ సేవలను ప్రారంభించారు. గత ఏడాది కుప్పంలో పైలెట్‌గా ప్రారంభించిన డిజి నెర్వ్ సెంటర్ డిజిటల్ హెల్త్ రికార్డుల సేవలను చిత్తూరు జిల్లాకు కూడా విస్తరించారు. తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా మంగళవారం నారా వారిపల్లెలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సంజీవని ప్రాజెక్టును విస్తరించేలా డిజినెర్వ్ సెంటర్ సేవలను ప్రారంభిం చారు. సంక్రాంతి పండుగ వేడుకల కోసం కుటుంబ సభ్యులతో సహా నారావా రిపల్లెకు వెళ్లిన సీఎం మంగళవారం

- **డిజినెర్వ్ సేవలు ప్రారంభించిన సీఎం చంద్రబాబు**
- **నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు శంకుస్థాపన**
- **నారావారిపల్లెలో స్కిల్ కేంద్రం, అభివృద్ధి పనులు**
- **పండుగ వేళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

స్వగ్రామంతో పాటు తిరుపతిలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

నారావారిపల్లెలో రూ.4.27కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సెమీ ఇండోర్ సబ్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే స్వగ్రామంలో యువత నైపుణ్యాలు పెంచేలా రూ.1.4 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ.77 లక్షలతో ఎ.రంగంపేట - భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వర స్వామి ఆలయం వరకూ నిర్మించిన నూతన రహదారిని సీఎం ప్రారంభించారు. అనంతరం 30 పడకల నుంచి 50 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసిన కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. తిరుపతిలోని రుయా ఆస్పత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్సును ప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీలో రూ.7.5 కోట్లతో నిర్మించిన యూత్ హాస్టల్, రూ.5 కోట్లతో నిర్మించిన మహిళా హాస్టల్‌కు ప్రారంభోత్సవం చేశారు.

## నీటి తరలింపు ప్రాజెక్టుకు శంకుస్థాపన

నారావారిపల్లె సమీపంలో రూ.126 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి చెరువు సహామరో 4చెరువులకు నీటినితరలించే పనులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల వ్యయంతో చేపట్టనున్న పశువుల వసతి నిర్మాణానికి కూడా శంకుస్థాపన నిర్వహించారు. ఎస్వీ యూనివర్సిటీలో పరిశోధనఆవిష్కరణలకు ఊతం ఇచ్చేలా రూ.6కోట్లతో కేంద్రీకృత పరిశోధనా ల్యాబ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ.5.03 కోట్లతో అకడమిక్ బిల్డింగ్ 2వ అంతస్తు నిర్మాణానికి, రూ.2.91 కోట్లతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, ఆరణి శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సహా ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.






సెంటర్ ఫర్ డ్రగ్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన



నారావారిపల్లిలో రూ.1.4 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభం



రుయా ఆసుపత్రిలో రూ.45 లక్షలతో నిర్మించిన పేషెంట్ అటెండెంట్ అమినిటీస్ కాంప్లెక్స్ ప్రారంభం



రూ.77 లక్షలతో రంగంపేట-భీమవరం రోడ్డు నుంచి శేషాచల లింగేశ్వరస్వామి ఆలయం వరకు నిర్మించిన నూతన రహదారి ప్రారంభం



నారావారిపల్లి సమీపంలో రూ.126.06 కోట్లతో నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి కల్యాణి డ్యామ్‌కు, మూలపల్లి ట్యాంక్, కంటిమడుగు ట్యాంక్, వెంకట్రాయుని చెరువు, నాగపట్ల ట్యాంక్, కళ్యాణి డ్యామ్ నీటిని తరలించే పనులకు శంకుస్థాపన

చైతన్యరథం

# నారావారిపల్లెలో సంక్రాంతి సందడి


## సంబరాల్లో సీఎం చంద్రబాబు, లోకేష్

తిరుపతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుటుంబసభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు.సీఎం చంద్రబాబు, సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, బ్రాహ్మణి పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా గ్రామంలోని చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడలను నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించారు. క్రీడల్లో నందమూరి, నారా మనవళ్లు కూడా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. చిన్నారులతో ఫొటోలు దిగి ఆప్యాయంగా ముచ్చటించారు. దాదాపు రెండు గంటల సేపు గ్రామస్తులు, చిన్నారులతో గడిపారు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులను అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలు తీసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు.



### ఆసక్తిగా తిలకించిన లోకేష్


నారావారిపల్లెలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. అనంతరం స్థానికంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన క్రీడలను వీక్షించారు. విజేతలకు సీఎం చంద్రబాబు, భువనేశ్వరి బహుమతులు అందజేశారు. వేడుకల్లో భాగస్వాములైన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో నారా బ్రాహ్మణి, తేజస్విని, ఎంపీ శ్రీభరత్, నారా రోహిత్, నారా, నందమూరి కుటుంబసభ్య లతో పాటు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తదితరులు పాల్గొన్నారు.



































చైతన్యరథం



# ఆదర్శనాయకుడు సూర్యనారాయణ



- ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం
- కుటుంబసభ్యులకు ఫోన్‌లో పరామర్శ

నారావారిపలి(చైతన్యరథం): మాజీమంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆదర్శవంతమైన రాజకీయాలు చేశారని, పార్టీకి ఆయన చేసిన సేవలు ఎప్పుడూ మరిచిపోనని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అన్నారు. గుండ కుటుంబం పట్ల తనకు అత్యున్న త గౌరవం ఉందని తెలిపారు. తలకు గాయమై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సూర్యనారాయణ సోమవారం ప్రాణాలు విడిచారు. శోకసంద్రంలో ఉన్న గుండ సభ్యులతో సీఎం చంద్రబా బు ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. ఈ సందర్భంగా అప్పల సూర్యనారాయణతో తనకు ఉన్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నా ఎప్పుడూ ఆయ న సాధారణ జీవితం గడిపారని అన్నారు. నిజాయితీగా ఎంతో ఆదర్శవంతమైన రాజకీయాలు చేశారని కొనియాడారు. శ్రీకాకు ళం అభివృద్ధికి నిరంతరం తపన పడ్డారని పేర్కొన్నారు. ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదే శించారు. అంత్యక్రియలకు పార్టీ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు హాజరుకావాలని సూచించారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# సంక్రాంతికి అదనపు బస్సు చార్జీలు లేవు


- ప్రయాణికులకు మంత్రి మండిపల్లి గుడ్‌న్యూస్
- ప్రైవేట్ బస్సులు వసూలు చేస్తే సీజ్ చేస్తామని వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా తన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. పండుగ రద్దీ దృష్ట్యా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం యథావిధిగా కొనసా గుతుందని, సంక్రాంతి సందర్భంగా ఎలాంటి అదనపు చార్జీలు విధించబోమని స్పష్టం చేశారు. ఈఏడాది ఆర్టీసీ చార్జీల్లో కూడా ఎలాంటి పెంపు లేదని తెలిపారు. సొంత వాహ నాలు, ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించే వారు జాగ్రత్తగా నిబంధనలు పాటిస్తూ క్షేమంగా సొంత ఊళ్లకు చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. సంక్రాంతికి సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ఇది పండుగ కానుకగా అని వివరించారు. అదే విధంగా ప్రైవేట్ బస్సులు అక్రమంగా చార్జీలు పెంచితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధం గా అధిక చార్జీలు వసూలు చేస్తే సంబంధిత బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పండుగను ప్రజలు ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సార్లంకపల్లె ప్రమాదంపై
# సీఎం చంద్రబాబు సమీక్ష

- ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలి
- బాధితులకు అండగా నిలవాలని ఆదేశం
- ఆధార్, కీలక పత్రాల జారీకి సూచనలు



నారావారిపల్లి(చైతన్యరథం): కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో సంక్రాంతి పండుగ సమయంలో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ ఘటనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో గ్రామంలోని మొత్తం 38 తాటాకు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయని అధికారులు వివరించగా... నష్టపోయిన బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలకు అందిస్తున్న సహాయక చర్యలను హోంమంత్రి అనితతోపాటు సంబంధిత అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాత్కాలిక వసతి, ఆహారం ఏర్పాటుచేసి వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి సూచించారు. తక్షణ సహాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. కొత్త ఇల్లు నిర్మించి అప్పగించే వరకు అవసరమైన వసతి సహా ఇతర అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందించాలని సీఎం స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆధార్ కార్డులు, ఇతర కీలక డాక్యుమెంట్లను బాధితులకు తిరిగి జారీ చేయడానికి సార్లంకపల్లెలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందుతున్న సహాయ కార్యక్రమాలను జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

# అమరావతి అభివృద్ధిలో మరో కీలక అడుగు

- కొత్త పనులకు గ్రీన్ సిగ్నల్
- కర్లపూడిలో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి(చైతన్యరథం): అమరావతిలో పలు ప్రాజెక్టులకు ల్యాండ్ పూలింగ్ జరుగుతోందని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి మండలంలోని 3 గ్రామాల్లో మొదటి రోజే 1000 ఎకరాలు పూలింగ్‌కు ఇచ్చారని పేర్కొన్నారు. అంటే మూడు గ్రామాల్లో 25 శాతం ల్యాండ్ పూలింగ్ పూర్తయి oదని చెప్పుకొచ్చారు. అమరావతి మండలం కర్లపూడిలో మంగళవారం రోడ్డు పనులకు మంత్రి నారాయణ, ఎమ్మెల్యే బాష్యం ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. నిన్న ల్యాండ్ పూలింగ్ ప్రారంభానికి వెళ్లిన మంత్రిని రోడ్డు వేయాలని రైతులు కోరారు. రైతులు అడిగిన వెంటనే రోడ్డు నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయించి.. కాం ట్రాక్ట్ సంస్థకు పనులు అప్పగించారు. కర్లపూడి నుంచి అనంత వరం వరకు.. 2.9 కిలోమీటర్ల రోడ్డు పనులకు శంకుస్థాపన చేశా రు. వారంరోజుల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్ట్ సంస్థకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

### స్పోర్ట్స్ సిటీ అవసరం..

భూములిచ్చిన రైతులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే ప్రవీణ్ దగ్గరుండి రైతులను ఒప్పిస్తున్నారని తెలిపారు. అమరావతి అభివృద్ధి జరగాలంటే ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ అవసరమని చెప్పుకొచ్చారు. నెల రోజుల్లోగా 80 శాతం భూమి ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుం టానని ఎమ్మెల్యే ప్రవీణ్ చెప్పారని అన్నారు. 80 శాతం పూలింగ్ పూర్తి కాగానే మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసి, టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. రైతులకు ఇచ్చే ప్లాట్‌లలో ముందుగా రెండు వరుస ల రోడ్డు పూర్తి చేస్తామని తెలిపారు. కర్లపూడిలో 3.9 కిలోమీటర్ల రోడ్డు బాగోలేదని నిన్న గ్రామసభలో అడిగారని అన్నారు. వెంటనే రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని.. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# వృద్ధులు, దివ్యాంగులకు సిటిజన్ కార్డులు

- సంక్షేమ పథకాలు, ఆరోగ్యానికి భరోసా
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



కొండపి(చైతన్యరథం): వయోవృద్ధులు, దివ్యాంగులు సంక్షేమానికి సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని సాంఘిక సంక్షేమ, వయో వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పు నాయు డుపాలెంలో వయో వృద్ధులు, దివ్యాంగు లకు సీనియర్ సిటిజన్ కార్డులు, పీఎంజే, యూడీఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాం గుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజనతో 70 ఏళ్లు దాటిన వృద్ధులందరికీ రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య బీమా తీసుకొచ్చాం. వయోవృద్ధులకు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలు అందించేందుకే సీనియర్ సిటిజన్ కార్డులు, యూనిక్ డిజాబులిటీ ఐడీ కార్డులు పంపిణీ చేస్తున్నాం. అర్హులైన వారు ఈ కార్డులను సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

### గ్రూప్ -1 అధికారి అవుదామనుకున్నా... అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చా!

## నేటి రాజకీయాల్లో దమ్మున్న నాయకుడు యువనేత లోకేష్

# చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటా!



గౌతు శిరీష
పలాస ఎమ్మెల్యే



(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)

భారత స్వాతంత్రోద్యమంలో ఆనాటి జాతీయనాయకులతో కలసి జైలుకెళ్లి, సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అనే గౌరవం పొందిన పోరాట యోధుడు గౌతు లచ్చన్న. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించినపుడు నాటి నిరంకుశపాలనకు వ్యతిరేకంగా చౌదరి చరణ్ సింగ్, జయప్రకాష్ నారాయణ వంటివారితో కలసి పనిచేసిన ధీరోదాత్తుడు. ఆచార్య ఎన్ జి రంగా అనుచరుడిగా, రాజాజీ ఉపన్యాసాల అనువాదకుడిగా సుప్రసిద్ధుడైన సర్దార్ గౌతు లచ్చన్న బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం చివరిశ్వాస వరకు కృషిచేశారు. ఆయన వారసుడు గౌతు శ్యామసుందర శివాజీ శ్రీకాకుళం జిల్లా పలాస అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 1985 నుంచి 2014 నడుమ ఆరుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. అటువంటి మహోన్నత రాజకీయ కుటుంబ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న నాయకురాలు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష. ఆరోతరగతి వరకు సోంపేటలో ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన శిరీష... విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో ఎంబిఎ చదివారు. గ్రూప్-1 ఆఫీసర్ అవుదామనుకుని మెయిన్స్ కూడా పాసై... అనుకోని పరిస్థితుల్లో రాజకీయాల్లోకి వచ్చారామె. 2019 ఎన్నికల్లో తొలిసారి పలాస నుంచి పోటీచేసి విఫలమైనప్పటికీ... నియోజక వర్గంలో పార్టీ కేడర్ ను వెన్నంటి ఉండి అయిదేళ్లు రాజకీయ ప్రత్యర్థులపై పోరాడారు. 2024 ఎన్నికల్లో 42వేల ఓట్ల మెజారిటీతో గెలుపొంది పలాసలో తమ రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టారు. 2019-24 నడుమ రాక్షసపాలనలో తనను తీవ్ర వేధింపులకు గురిచేశారని, అధినేత చంద్రబాబునాయుడు అండదండలతో ఎదురొడ్డి నిలిచానని అంటున్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అంతరంగం ఆమె మాటల్లోనే...!

### రాజకీయ ప్రవేశం ఎలా జరిగింది?

ఎయులో ఎంబిఎ చదివాక గ్రూప్ -- 1 మెయిన్స్ కూడా పాసయ్యాను. ఆ సమయంలో నా కుమారుడు ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. దీంతో గ్రూప్-1 ఇంటార్వ్యూకు హాజరు కాలేకపోయాను. నా ఇద్దరి పిల్లలు కూడా వినికిడి సమస్యతో పుట్టారు. వారికోసం 1999-2015 వరకు చైన్నై, ముంబయి వంటి నగరాల చుట్టూ తిరిగాను.మళ్లీ విశాఖపట్నం వచ్చి పిల్లలు చదువుకొంటున్నారని చెప్పి, లా కోర్సులో జాయిన్ అయ్యాను. లా పూర్తయ్యే సరికి ఎన్నికల్లో నిలబడాలని పలాస తీసుకువెళ్లారు. 2009 ఎన్నికల్లో వివిధ కారణాల వల్ల నాన్న గారు ఓడిపోయారు. 2014 ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు గారు నన్ను పిలచి, టిక్కెట్ ఇస్తే పోటీచేస్తావా అని అడిగారు. ఈసారికి నాన్న గారికే కేటాయించాలని కోరాను. నాన్నగారి గెలుపు కోసం నేను, అమెరికా నుంచి వచ్చిన నా చెల్లి



వాడవాడలా తిరిగాం. ప్రజలు నాన్నగారిని ఆ ఎన్నికల్లో గెలిపించారు. ఆయన గెలిచిన తరువాత నేను విశాఖపట్నానికి తిరిగి వచ్చేశాను. 2015లో నేను అమెరికాలో ఉండగా జిల్లా అధ్యక్షురాలిగా నన్ను ప్రతిపాదించారని, వెంటనే రావాలని నాన్న హుటాహుటిన రప్పించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని కలవగా, జిల్లా అధ్యక్షురాలిగా పనిచేస్తావా అని అడిగారు. మీరు అండగా ఉంటే చేయగలనని చెప్పడంతో 2015 మే 15న నన్ను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షురాలిగా ప్రకటించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే శ్రీకాకుళంలో పార్టీ కార్యాలయంలో నిర్మించాను. రాజకీయల్లో అదే నా తొలి విజయంగా చెప్పుకుంటాను.

### అలాంటి నీచ రాజకీయాలు ఎప్పుడూ చూడలేదు!

ఎంతో ఉన్నత విలువలు కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నేను 2019-24నడుమ వైసిపి రాక్షసపాలనలో జీవితంలో ఎన్నడూ చూడని అవమానాలను ఎదుర్కొన్నాను. తాతగారు, నాన్న రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఉన్నప్పటికీ హుందాగా ఉండే శత్రువులను చూశాను. తాత గారు ఐదు సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీ.. నాన్న గారు ఆరు సార్లు ఎమ్మెల్యే.. ఎన్నికల వరకు రాజకీయాలు, ఎన్నికల తరువాత



## లీడర్ వాయిస్

ఎక్కడ కనిపించిన పరస్పరం “అన్నా బాగున్నారా..” అనే సుహృద్భావ వాతావరణాన్నే చూశాను. 2019 ఎన్నికల్లో గెలిచిన సీదిరి అప్పలరాజు నన్ను తీవ్ర మానసిక ఇబ్బందులకు గురిచేశారు. నోటితో చెప్పడానికి వీలులేని భాషలో రకరకాలుగా సోషల్ మీడియాలో ఫోటోలు మార్ఫింగ్ చేసి.. నా కులంతర వివాహాన్నిసైతం అత్యంత నీచంగా వక్రీకరించారు. నన్ను రాజకీయాలనుంచి లేకుండా చేయాలన్న దురుద్దేశంతో 50కి పైగా ఫేక్ అకౌంట్లతో నీచాతినీచంగా అత్యంత జుగుప్సాకరమైన భాషతో తప్పుడు పోస్టులు పెట్టించారు. ఎవరో సోషల్ మీడియాలో పెట్టిన పోస్టును నేను ఫార్వర్డ్ చేశానని సీఐడీ కేసు పెట్టి ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా సిఐడి అడిషనల్ డిజి సునీల్ కుమార్ అమరావతి సీఐడీ కార్యాలయంలో తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు. ఆనాడు నారా



చంద్రబాబు నాయుడు గారు ప్రతి గంటకు మా సమాచారాన్ని తెలుసుకుంటూ నేనున్నానని భరోసా ఇచ్చారు. ఆయన చేసిన సాయాన్ని నా జీవితంలో మర్చిపోలేను. చంద్రబాబు గారికి జీవితాంతం రుణపడి ఉంటాను. కష్టకాలంలో నాకు నాకు అండగా నిలిచింది తెలుగుదేశం నాయకులు, పలాస తెలుగుదేశం పార్టీ కుటుంబం. పార్టీ కార్యకర్తలు, పలాస ప్రజలు గత ఎన్నికల్లో అప్పలరాజు అహంకారపూరిత రాజకీయానికి సమాధికట్టారు.

### లోకేష్ నేతృత్వంలో తిరుగులేనిశక్తిగా టిడిపి

రెండు తెలుగురాష్ట్రాల్లో బిసిలకు వాస్తవ రాజ్యాధికారం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే ఒరవడిని కొనసాగిస్తోంది. ముఖ్యంగా బీసీ కులాలు అత్యధికంగా ఉండే శ్రీకాకుళం జిల్లాలో మత్స్యకారులకు 50 ఏళ్లకే పింఛను అందించిన దగ్గర నుంచి మత్స్యకార భరోసా వరకు అన్ని పథకాలను ప్రవేశపెట్టింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమే. దానితో పాటుగా బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించి వారి స్వావలంబనకు కృషిచేసింది. యువనాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర తరువాత పూర్తిగా రూపాంతరం చెందారు.రాష్ట్రంలో లక్షలాది యువతకు ఆశాకిరణంగా నిలుస్తున్నారు. దేశచరిత్రలోనే గతంలో ఎన్నడూ చూడని గూగుల్ వంటి భారీ పెట్టుబడులను రాష్ట్రానికి రప్పించి, తానేంటో నిరూపించుకున్నారు. గత 18నెలల కాలంలో గూగుల్ నుంచి టిసిఎస్ వరకు ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలను విశాఖపట్నం తీసుకువచ్చి ఉత్తరాంధ్రను ప్రపంచపటంలో నిలిపారు. భోగాపురం ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు త్వరలోనే సాకారం కాబోతోంది. అన్న ఎన్టీఆర్, చంద్రబాబు గారి లెగసీని కొనసాగిస్తూ... పార్టీని విజయపథంలో ముందుకు నడిపిస్తున్నారు. పార్టీని మరో 30ఏళ్లపాటు తిరుగులేకుండా చేసేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీలో లేనివిధంగా కోటిమందికి పైగా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని భరోసా ఇస్తున్నారు.ఎవరేమనుకున్నా రాష్ట్ర నేటి రాజకీయాల్లో అనుకున్నది సాధించగల దమ్మున్న నాయకుడు యువనేత లోకేష్.

### రూ.800 కోట్లతో పలాస నియోజకవర్గ అభివృద్ధి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 18 నెలల్లో పలాస అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాను. ఆఫ్ షోర్ అభివృద్ధికి రూ.120కోట్లు మంజూరయ్యాయి. పలాస నియోజకవర్గ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆర్వోబీ నిర్మాణానికి రూ.48కోట్లు మంజూరయ్యాయి. ఉగాదిలోపు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మరో రెండు వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం రూ.100కోట్లు కేటాయించింది. మా నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధిజరుగుతున్నప్పటికీ ఉపాధికోసం యువత ప్రతిగ్రామం నుంచి అర్మీ,డిఫెన్స్‌లోకి వెళ్తున్నారు. వారికోసం పలాసలో డిఫెన్స్ అకాడమీ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌నిర్మించాల్సి ఉంది.ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే మిన్నగా నియోజకవర్గ అభివృద్ధిచేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. కూటమి ప్రభుత్వం పాలనలో పలాసకు ఒక భారీ పరిశ్రమను తీసుకువచ్చి కనీసం 5వేలమందికి ఉద్యోగాలు కల్పించాలన్నది నా లక్ష్యం. అందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం.



# దుర్గమ్మ భక్తులకు గుడ్‌న్యూస్ ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా సేవలు



విజయవాడ(చైతన్యరథం): ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు మరింత సౌకర్యం కల్పించే దిశగా దేవాదాయశాఖ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను అధికారికంగా ప్రారంభించింది. దర్శన టిక్కెట్లు, సేవా పూజలు, ప్రసాదం, వసతి గదుల బుకింగ్ వంటి అనేక సేవలను ఇకపై ఆన్‌లైన్ ద్వారా పొందవచ్చని తెలిపింది. క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ డిజిటల్ సేవలను ప్రవేశపెట్టినట్లు దేవాదాయ శాఖ పేర్కొంది. నగదు రహిత చెల్లింపులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని వెల్లడించింది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.

### వాట్సాప్ ద్వారా వివరాలు

వాట్సాప్ నెంబర్ 9552300009ను వినియోగించు కోవాలని సూచించింది. దర్శనం,ప్రసాదం,పూజా సేవల వివరాలు వాట్సాప్ ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపింది. అధికారిక వెబ్‌సైట్ ద్వారా ముందస్తు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. భక్తులు తమకు కావాల్సిన వివరాల కోసం వెబ్‌సైట్ : www.aptemples.ap.gov.inలో సంప్రదించాలని సూచించింది. శీఘ్ర దర్శనం, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయని వెల్లడించింది.

### ఆర్జిత సేవలు..

అమ్మవారికి నిర్వహించే ఆర్జిత సేవలు ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పొందవచ్చని చెప్పుకొచ్చింది. దేవస్థాన వసతి గదుల కేటాయింపు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకోవచ్చని తెలిపింది. ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ప్రత్యేక డిజిటల్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. క్యూఆర్ కోడ్, కార్డ్, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లింపుల సౌకర్యం కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. దళారులను నమ్మవద్దని దేవస్థానం అధికారులు హెచ్చరించారు. ప్రభుత్వం కల్పించిన అధికారిక సేవలనే వినియోగించుకోవాలని దేవ స్థానం అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఏపీ ఎక్సైజ్ పాలసీలో కీలక మార్పులు

- అదనపు రిటైల్ ఎక్సైజ్ టాక్స్ పూర్తిగా రద్దు
- బార్ల వ్యాపారులకు పెద్ద ఊరట

అమరావతి(చైతన్యరథం): ఏపీ ఎక్సైజ్ పాలసీలో రాష్ట్ర ప్రభుత్వం పలు ముఖ్యమైన మార్పులు చేసింది. బార్ల వ్యాపా రులకు ఊరటనిచ్చేలా బార్లపై విధించిన అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్‌ను పూర్తిగా రద్దు చేసింది. 2019 నవంబర్ నుంచి బార్లపై ఉన్న ప్రత్యేక ఏఆర్ఈటీని తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంగళవారం ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేశ్ కుమార్ మీనా జీఓ ఎంఎస్ నంబర్ 24ను జారీ చేశారు.

### ప్రధాన మార్పులు ఇవే..

ఇకపై రిటైల్ షాపులు, బార్ల మధ్య ఒకే మద్యానికి రెండు ధరలు ఉండవు. ధరల్లో సమానత్వం పునరుద్ధరణ. ఏపీఎస్ బీసీఎల్ డిపోల నుంచి బార్లకు సరఫరా చేసే ఐఎంఎఫ్ఎల, ఎఫ్ ఎల్‌పై అదనపు పన్ను విధింపు ఉండకూడదని ఆదేశించారు. ఎక్సైజ్ చట్టాల ప్రకారం కొత్త నోటిఫికేషన్ జారీ చేస్తారు.

2025 బార్ లైసెన్స్ నిబంధనల్లో సవరణలు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం బార్ల వ్యాపారులకు పెద్ద ఊరటగా మారనుంది. ఇలాంటి మార్పులతో బార్ల వ్యాపారులకు గణనీయంగా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది. డైరెక్టర్ ఆఫ్ ఎక్సైజ్, డిస్టిలరీస్ కమిషనర్, APSBCL అధికారులు ఈ మార్పుల అమలుకు బాధ్యత వహించనున్నారు. ఈ ఉత్తర్వులు జనవరి 13 నుంచి అమలులోకి వస్తాయి. గతంలో బార్లకు రిటైల్ షాపుల కంటే ఎక్కువ ధరకు మద్యం సరఫరా అవుతుండటం వల్ల వ్యాపారంలో ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితి తలెత్తేది. ఇప్పుడు ధరల సమానత్వంతో బార్లకు బిగ్ రిలీఫ్ అనే చెప్పుకోవచ్చు.

# చంద్రబాబు ఒక నీతి శిఖరం!

నిజం ముందు నిబడని ఆరోపణలు.చంద్రబాబు పై పెట్టిన కుట్ర కేసు కూలిపోయింది.అబద్ధాలపై నిర్మించిన కేసులు న్యాయస్థానంలో నిలవవని మరోసారి రుజువైంది. చంద్రబాబుపై ఇప్పటి వరకు ఏ కోర్టు అవినీతిని నిర్ధారించలేదు. రాజకీయ కక్షతో అల్లిన అబద్ధాల కథకు ఏసీబీ కోర్టు ముగింపు పలికింది. దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ రాజకీయ నాయకుడు,అంతర్జాతీయంగా పేరున్న చంద్రబాబు వంటి హైప్రొఫైల్ ఉన్న వ్యక్తిని ఒక తాడూ బొంగరం లేని స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా జైలుకు పంపి తన అహం చల్లార్చుకున్నజగన్ రెడ్డి కుట్ర కేసుకు ఏసిబి కోర్టు తెరదించింది.స్కిల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ చంద్రబాబుతో సహా పలువురిపై జగన్ హయాంలో నమోదైన కేసును ఏసీబీ న్యాయస్థానం మూసివేసింది. ఈ కేసులో ఆరోపణలు వాస్తవం కాదంటూ (మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్) సీఐడీ ఇచ్చిన తుది నివేదికను న్యాయస్థానం ఆమోదించింది. చంద్రబాబు సహా 37 మందిపై విచారణను మూసివేస్తున్నట్లు ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ప్రకటించింది. ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేకపోయినా.అవినీతి జరిగిందనడానికి ఎలాంటి ఆధారమూ లేకున్నాఆయన 53 రోజులపాటు రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉండాల్సి వచ్చింది.రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవల్‌పమెంట్ కేంద్రాలు కళ్ల ముందు కనిపిస్తున్నా, వేల మంది విద్యార్థులు ఈ కేంద్రాల్లో శిక్షణ పొందినట్లు రుజువులు ఉన్నా,షెల్ కంపెనీలకు నిధులు మళ్లించారని ఆరోపణలు చేసి ఒక్క షెల్ కంపెనీని కూడా చూపించలేకపోయారు.చంద్రబాబు ఒక్క రూపాయి లబ్ధి పొందినట్లు ఆధారాలు సంపాదించలేకపోయారు. ఈ కారణంగానే ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ రద్దు చేయాలని అప్పటి వైసీపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేసింది. దీనిని 2025 జనవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆయనపై అభియోగాలు వాస్తవం కానందున ఎట్టకేలకు ఆయనతోపాటు 37 మందిపై విచారణను కోర్టు మూసివేసి కేసుకు ముగింపు పలకడం హర్షణీయం.తన రాజకీయ జీవితం మచ్చలేకుండా ముగియాలని చంద్రబాబు భావించేవారు. కానీ ఏ తప్పు చెయ్యక పోయినా కుట్ర రాజకీయాలతో ఆయన జైలుకు వెళ్లాల్సి రావడం దురదృష్ట కరం

చంద్రబాబు ఒక నీతి శిఖరం అని మరో సారి రుజువయింది. ఆయన తన దాదాపు 50 ఏళ్ల రాజకీయ జీవితం ప్రజలకే అంకితం చేసిన మహానాయకుడు.ఆయనను అక్రమంగా అరెస్టు చేసి 53రోజులు జైలులో భంధించారు గత దుర్మార్గపు పాలకులు. చంద్రబాబు పై ఒక్క ఆధారం చూపకుండా అక్రమ కేసు బనాయించి అరెస్టు చేసి వేధించారు.ఆయన ఎప్పుడు ఏ నేరం చెయ్యరు.గతంలోనూ చంద్రబాబు పై అనేక కేసులు పెట్టారు,అనేక విచారణలు వేశారు.కానీ ఏ ఒక్క కేసులో నేరం చేసినట్లు రుజువు చేయలేక పోయ్యారు.తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో చంద్రబాబు నంద్యాల పర్యటనలో ఉన్నప్పుడు అర్ధరాత్రి సమయంలో చంద్రబాబు వయసును కూడా పరిగణనలోకి తీసుకోకుండా దాదాపు 400కి.మీ.రోడ్డు మార్గంలో విజయవాడకు తీసుకువచ్చారు. కోర్టులో హాజరు పరిచి ఒక దొంగని తరలించినట్లు అర్ధ రాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు.రాజమండ్రి జైలులో ఎన్ని ఇబ్బందులు పెట్టారో ప్రజలంతా చూసారు.స్కిల్ కేసు లోనూ ఒక్క ఆధారం చూపకుండా కావాలని వ్యవస్థలను గుప్పెట పట్టి 53 రోజులు జైలు నుండి బయటకు రాకుండా మేనేజ్ చేసి ఆయన విలువైన సమయాన్ని వృదాచెయ్యడం తో పాటు ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీసారు.స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 37 మంది పై కేసు నమోదు చేయగా 36 మంది బెయిల్‌పై బయట ఉంటే.37 వ వ్యక్తి చంద్రబాబును 53 రోజులు జైలు లో భంధించి అనేక విధాలుగా వేధించారు..ఆయన ఏ తప్పు చేయరు,ఎవ్వరిని తెలిసి తప్పు చెయ్యనివ్వరు. చంద్రబాబుకు ప్రజలంటే బయం.అందుకే ఆయన పాలనలో ప్రజలకు జవాబు దారీగా వుంటారు. స్వార్ధ రహిత పాలన ఆయన విధానం,సమాజ అభివృద్ధి ఆయన సిద్దాంతం,సమ సమాజ స్థాపన ఆయన ఆశయం,పేదరికం లేని సమాజం ఆయన అభిమతం.అటువంటి నాయకుడిని అరెస్ట్ చెయ్యడం దుర్మార్గమైన చర్య. ఎన్నడూ అవినీతి మరక అంటని చంద్రబాబు కి అవినీతి మరక అంటించి ఆయనను అవినీతి పరుడుగా చిత్రించాలని చూసారు.

కానీ చంద్రబాబు పై అవినీతి ముద్ర వెయ్యాలని చూస్తే ఆయన చేసిన అభివృద్ధి బయటకు రావడం గమనార్హం. ఆయన తన విన్నూత్న విధానాలతో, కార్యక్రమాలతో,విలువలతోకూడిన రాజకీయాలతో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి, ఆంధ్రప్రదేశ్ ను ప్రత్యేక స్థానంలో నిలబెట్టడానికి నిరంతరం శ్రమించారు. చంద్రబాబు అక్రమ కేసులో జైలుకు వెళ్లిన తరవాత ఆయన గొప్పతనం బయటపడింది. ఆయన రాష్ట్రానికి చేసిన మేళ్లు బయటకి వచ్చాయి. ఆయన తెచ్చిన ఐటి నుంచి ఫలితాలు అనుభవించే లక్షలాది మంది గుండెలలో చంద్రబాబు కృషి ఏంతో దాగి వుంది. ఐటీ రంగంలో ఉద్యోగాలు పొంది అత్యున్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్న లక్షలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి చంద్రబాబు తమకు చేసిన మేలు గురించి గొప్పగా, గర్వశీగా చెప్పడం విశేషం.ప్రపంచ ప్రజలకు కూడా తన సమున్నత వ్యక్తిత్వంతో తన విలక్షణ వ్యవహార శైలితో.ఆధునికతకు,వాస్తవికతకు,అంతర్జాతీయ కరణకు ప్రతిబింబం చంద్రబాబు. ఆయన తెచ్చిన సంస్కరణలు అంతర్జాతీయంగా,ప్రతిష్ట తెచ్చి పెట్టాయి.సంస్కరణలు అమలు తో ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు ప్రపంచ పటంలో ఆయన తెచ్చిన గుర్తింపును,ఆయన పాలనను దేశ వ్యాప్తంగా చెప్పుకొన్నారు. ఆధునిక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు అంతర్జాతీయ గౌరవం తెచ్చారు. టెక్నాలజీకి,ఐటీకి పెద్ద పీటవెయ్యడం,విద్య,విజ్ఞాన,వైద్య కేంద్రంగా హైదరాబాద్ నగర రూపురేఖలు మారడానికి ఆయన దూరదృష్టి ఫలితమే. సిద్ధాంతాలను,ఆర్థిక విధానాలను,అభివృద్ధి రాజకీయాలను నమ్ముకున్న దేశ స్థాయి నేతలలో అగ్రగణ్యుడు చంద్రబాబు. అంతే కాదు ఒక రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేస్తే దాదాపు 70 దేశాల్లో ర్యాలీలు చెయ్యడం,నిరసనలు తెలియ జేయడం ప్రపంచంలో మొదటి సారి.అటువంటి నాయకుడిని కక్ష సాధించడంకోసం అక్రమ కేసు పెట్టి అనేక విధాలుగా వేదించారు.

చంద్రబాబును అరెస్టు చేయడానికి జగన్ ప్రభుత్వం కనీ,వినీ ఎరుగని రీతిలో మహాకుట్రకు పాల్పడింది. స్కిల్ డెవల్‌పమెంట్ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేయడం అక్రమమని,కేసు పెట్టడంపై ఆనాడే న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. కావునా చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేసిన పాపాత్ములుపైకఠిన చర్యలు తీసుకోవాలి. సమర్థవంతమైన, నిజాయితీ గల అధికారులతో విచారణ చేపట్టి చంద్రబాబు అక్రమ అరెస్టు కుట్ర కోణాన్ని నిగ్గు తేల్చి బాధ్యులనుశిక్షించాలి. దుష్టులు,దుర్మార్గులు పాలనలో నీతి,నిజాయితీ,న్యాయాలకు చోటు ఉండదు .. ఆనాడు కంసుడు కూడా తన దుష్ట పాలనతో ఎందరో ప్రజలను మట్టు పెట్టాడు.తనను ఎదిరించిన వారిని అంతం చేశాడు.చివరికి తనసోదరి దేవకిని కూడా వేదించాడు.శిశు పాలుడు నూరు తప్పులు చేసి శ్రీ కృష్ణుడు ఆగ్రహానికి గురై సుదర్శన చక్రానికి ఆహుతై మరణించాడు.ఇలా ప్రాచీన పురాణా ఇతి హాసాలలోఎందరో దుష్టులు జగన్ వలె దుష్ట పాలన చేసి చరిత్ర హీనులుగా మిగిలిపోయ్యారు. ఏది ఏమైనా స్కిల్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్‌లో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారంటూ చంద్రబాబుతో సహా పలువురిపై జగన్ హయాంలో నమోదైన కేసును ఏసీబీ న్యాయస్థానం మూసివేయ్యడంతో చంద్రబాబు నీతి శిఖరం అని మరోసారి రుజువయింది.



- నీరుకొండ ప్రసాద్

# వైసీపీ, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్ బట్టబయలు

- తెలుగు ప్రజల మధ్య చిచ్చుకు కుట్రలు
- హైదరాబాద్‌లో ఆస్తుల రక్షణ కోసం జగన్ దోస్తీ
- కరపత్రికల్లో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం
- రాష్ట్రం నాశనానికి కంకణం కట్టుకున్నారు
- స్వార్థ రాజకీయాలు..డ్రామాలు మానుకోవాలి
- రాయలసీమ లిఫ్ట్ పేరుతో నాటకాలు ఆడుతున్నారు
- ఎన్జీటీ అడ్డుకున్నప్పుడు ఎందుకు క్లియర్ చేయలేదు
- రూ.1000 కోట్లు పెద్దిరెడ్డి దోచుకున్నారు
- ఓడించినా ఆ రెండు పార్టీలకు బుద్ధి రాలేదు
- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): తెలుగు రాష్ట్రాలు బాగుండాలి.. రైతులు బాగుండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనా విధానం అయితే.. తెలుగు రాష్ట్రాలు నాశనం కావాలన్న ఆలోచన లో వైసీపీ, బీఆర్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు అన్న స్టేట్స్ మెన్ చంద్రబాబు. మన స్వార్థ రాజకీయాలు మనకు ముఖ్యం తెలుగు రాష్ట్రాలు, తెలుగు ప్రజలకు కాదు అన్న విధంగా వైసీపీ-బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. పోలవరం ఒక మీటర్ తగ్గించుకుంటే ఏం మునిగిపోతుందని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతాడు. కేసీఆర్ వ్యాఖ్యలను అప్పటి సీఎం జగన్ ఖండించాల్సింది పోయి.. అసెంబ్లీలో పొగడ్త లతో ముంచెత్తుతాడు. కేసీఆర్‌కు ఉన్న మెగ్నానిమిటీపై జగన్ అసెంబ్లీలో మాట్లాడుతారు. నేడు అదే జగన్‌రెడ్డి రాయలసీమ లిఫ్ట్ డ్రామా పేరుతో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇద్దరు కలిసి పని చేస్తే అది మంచి కోసం జరగాలి కానీ స్వార్థ రాజకీయాల కోసం జగన్, బీఆర్ఎస్‌లు పనిచేస్తున్నాయి. ఏపీలో మళ్లీ జగన్ వస్తాడంటూ ఓ ఇంటర్వ్యూలో కేసీఆర్, కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. జగన్ వస్తే ఎన్ని కుట్రలు అయినా ఏపీలో చేయవచ్చనేది బీఆర్ ఎస్ కుట్రలో భాగం. జగన్ పుట్టినరోజు నాడు తాడేపల్లి ప్యాలెస్ గేటు బయట కేసీఆర్, కేటీఆర్, జగన్ ఫొటోలతో ఫ్లెక్సీలు పెడతా రు. జగన్ నాంపల్లికి వెళితే బీఆర్ఎస్ నాయకులు స్వాగత బ్యాన ర్లు కడతారు. కేటీఆర్ ఖమ్మం వస్తే వైసీపీ నాయకులు బ్యానర్లు కట్టి స్వాగతం పలుకుతారని వ్యాఖ్యానించారు.

### విద్వేషాలు రెచ్చగొట్టేలా సాక్షి, నమస్తే తెలంగాణలో కథనాలు

రాయలసీమ ఎత్తిపోతల పథకం, ఇతర ప్రాజెక్టులపై నమస్తే తెలంగాణ, సాక్షిలు తప్పుడు కథనాలు రాస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలను రెచ్చగొట్టేలా సాక్షి, నమస్తే తెలంగాణ వ్యవహ రిస్తున్నాయి. తెలంగాణ నీటికి చంద్రబాబు అడ్డుపడుతున్నాడంటూ నమస్తే తెలంగాణ తప్పుడు కథనం ప్రచురిస్తుంది. సీమకు బాబు ద్రోహం చేస్తున్నాడు, తెలంగాణకు న్యాయం చేస్తున్నాడంటూ సాక్షి లో తప్పుడు కథనం రాస్తారు. సాక్షి, నమస్తే తెలంగాణలో ఒకే రకమైన తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయి. రెండు పత్రికలు, రెండు పార్టీలు, రెండు కుటుంబాలు కలిసి తెలుగు రాష్ట్రాల ప్రజ లను మోసం చేస్తున్నాయి. రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది మేమే అంటూ హరీష్‌రావు మాట్లాడిన వార్తను నమస్తే తెలంగాణలో రాస్తారు. సీమ లిఫ్ట్‌ను నేనే ఆపించానంటూ సీఎం రేవంత్ మాట్లా డినట్టు సాక్షిలో రాస్తారు. వాళ్లని నిలదీయకుండా జగన్‌రెడ్డి తప్పుడు కథనాలతో ఎందుకు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుంటున్నాడు. నీ రాష్ట్రంలో నీ డ్రామా నువ్వు ఆడు, నా రాష్ట్రంలో నా డ్రామా నేను ఆడుతా అంటూ జగన్, కేసీఆర్‌లు వ్యవహరిస్తున్నారు. గత వారం రోజులుగా నమస్తే తెలంగాణ, సాక్షి రెండు తెలుగు రాష్ట్రా ల్లో కుట్రలకు తెరతీశాయని ధ్వజమెత్తారు.

### చర్చలతో సమస్యలు పరిష్కారం..అదే మా విధానం

16 తెలంగాణ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫిర్యాదు చేసి అడ్డు కుంటున్నాడంటూ నమస్తే తెలంగాణలో కథనం రాస్తారు. తెలం గాణలో మరో 16 ప్రాజెక్టుల నిర్మాణానికి చంద్రబాబు అడ్డుకోవ డం లేదంటూ సాక్షిలో తప్పుడు కథనం రాస్తారు. చంద్రబాబు అడ్డుకుంటున్నారని నమస్తే తెలంగాణ రాస్తుంది, కాదు కాదు అడ్డుకోవడం లేదని సాక్షి రాస్తుంది? ఆంధ్ర నీటి దోపిడీ కొనసా గుతుందంటూ నమస్తే తెలంగాణలో కథనాలు రాస్తారు. జగన్ ఏమో నీళ్లన్ని తెలంగాణకే చంద్రబాబు అప్పగిస్తున్నారంటూ వ్యాఖ్య లు చేస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు రేపి రాజకీయ పబ్బం కోసమే వైసీపీ, బీఆర్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వివాదాలు లేకుండా కలిసి కూర్చొని మాట్లాడు కోవాలన్నది కూటమి ప్రభుత్వ విధానం. రాయలసీమకు నీరు ఇచ్చేందుకు తెలంగాణ రైతాంగాన్ని కలుపుకుని ముందుకు వెళ్లాల న్నది మా విధానం. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఎన్జీటీ అడ్డుకున్నప్పుడు జగన్ ఎందుకు క్లియర్ చేయించలేదు? 2020లోనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కౌంటర్ దాఖలు చేయ లేదు..సమాధానం చెప్పలేదు? ప్రాజెక్టు నిర్మాణాన్నే కొనసాగిం చడం లేదు.. కేవలం డీపీఆర్ కోసమే అంటూ చెప్పారు. మరో సారి సాగునీటి కోసం కాదు తాగునీటి కోసం అంటూ జీఓ ఇస్తారు. దాదాపు రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.1000 కోట్లు పెద్దిరెడ్డి దోచుకున్నారు. అందుకే మిథున్‌రెడ్డి ఆస్తులు పెరిగాయి. కేవలం చేపల పులుసు, విందులు వినోదాలకు తప్పితే రాష్ట్ర ప్రయోజనాలకు జగన్ ప్రాధాన్యత ఇవ్వరు. హైదరాబాద్‌లో ఉన్న ఆస్తులు, ప్యాలెస్‌ల కోసం బీఆర్ఎస్ దోస్తుల కోసం జగన్ పని చేస్తున్నాడు. జగన్, బీఆర్ఎస్ కుట్రలను గ్రహించే ప్రజలు బుద్ధి చెప్పారు. ఇంకా వాళ్ల బుద్ధి మారలేదు. విద్వేషాలు రెచ్చగొట్టడం కాకుండా.. రెండు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడండి. రెండు రాష్ట్రాలు బాగుండాలి, రెండు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిలో ముందుండాలని చెప్పిన నిజమైన స్టేట్స్‌మెన్ చంద్రబాబు. స్వార్థ రాజకీయాల కోసం రెచ్చ గొట్టే వ్యాఖ్యలను ప్రజలు గ్రహించి ప్రభావితం కారాదని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రానికి రూ.567 కోట్ల గ్రాంట్

- ఆరోగ్య రంగానికి ఆఖరి విడత విడుదల
- 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు నిధులు
- కూటమి ప్రభుత్వ కృషికి కేంద్రం గుర్తింపు
- పూర్తిస్థాయిలో నిధులు పొందిన మూడవ రాష్ట్రం
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం



అమరావతి(చైతన్యరథం): గత 19 నెలలుగా వైద్యారోగ్య రం గం అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం చేసిన కృషికి కేంద్రం గుర్తింపు మరోసారి లభించింది. రాష్ట్రంలో వైద్యారోగ్య రంగానికి 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన మొత్తం రూ.2,600 కోట్ల గ్రాంట్ ను పొందటంలో రాష్ట్రం సఫలీకృతమైంది. ఇందులో భాగంగా ఐదవ, ఆఖరి విడతగా రూ.567.40 కోట్ల గ్రాంటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రాష్ట్రానికి సోమవారం నాడు విడుదల చేసినట్లు వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. దేశంలో ఆరోగ్య రంగానికి రాష్ట్రాల వారీగా కేటాయించబడిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో సాధించిన ఘనత రాష్ట్రానికి దక్కిందని, ఇది సంతోషిం చదగిన విషయమని తెలిపారు. ఇప్పటివరకు తమిళనాడు, త్రిపుర రాష్ట్రాలే ఈ ఘనతను దక్కించుకున్నాయని వివరించారు. ఆయు ష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ..పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు అవసరాల మేరకు భవనాల నిర్మాణం, డయాగ్నోస్టిక్ సేవలను మెరుగు పర్చ డానికి, బ్లాక్ లెవల్ పబ్లిక్ హెల్త్ లేబోరేటరీల ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తారు.

### 2025-26 బడ్జెట్‌పై సమీక్ష

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి(2025-26) వైద్యారోగ్య శాఖకు కేటాయించబడిన నిధులు, మొదటి 3 త్రైమాసికాల్లో (ఏప్రిల్ -డిసెంబర్ 2025) జరిగిన ఖర్చులకు సంబంధించి మంత్రి సోమ వారం సాయంత్రం లోతుగా సమీక్షించారు. సమీక్షలో 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు మంత్రిత్వ శాఖకు లభించిన నిధులు, ఇంకా రావాల్సిన నిధుల గురించి ఆరా తీశారు. యాధృచ్ఛికంగా మంత్రి నిర్వహించిన బడ్జెట్ సమీక్ష సమావేశం సోమవారం నాడు సాయంత్రం 6 గంటలకు ముగియగా అనంతరం అరగంటలో 15వ ఆర్థిక సంఘం ఆఖరి విడత నిధులను కేంద్రం రాష్ట్రానికి విడుదల చేసినట్లు సమాచారం లభించడంతో మంత్రి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ నిధుల సద్వినియోగం కోసం ఎన్డీఏ ప్రభుత్వం భారీ స్థాయిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బీహెచ్‌పీయల్ నిర్మాణాలను చేపట్టింది. 1,467 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలు, 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 సామాజిక ఆరోగ్య కేంద్రాలకు భవనాల నిర్మాణాన్ని వైద్యారోగ్య శాఖ చేపట్టింది. గతంలో చేపట్టబడి జాప్యానికి గురైన నిర్మాణ పనులను శీఘ్రతరం చేసింది. పర్యవసానంగా కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం బాగా పెరగడంతో సంతృప్తి చెందిన కేంద్ర ప్రభుత్వం ఆఖరి విడతగా రూ.567.40 కోట్లను సోమవారం విడుదల చేసిందని మంత్రి తెలిపారు. ఈ నిధులను ఆమోదించబడిన అవసరాల మేరకు సద్వినియోగం చేస్తామని మంత్రి అన్నారు.

### నిధుల కేటాయింపులు

విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.233.45 కోట్ల ను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి కేటాయించారు. రూ. 218.11 కోట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయు ష్మాన్ ఆరోగ్య మందిరాల్లో వ్యాధి నిర్ధారణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిర్దేశించారు. రూ.55.89 కోట్లను గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల ఏర్పాటుకు కేటాయించారు. ఈ సేవలను పట్టణ ప్రాంతాల్లో అందించడానికి రూ.52.71 కోట్లను ఖర్చు చేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రాష్ట్ర వాటా రాష్ట్రాల జనాభా, అభివృద్ధి సూచికల ఆధారంగా 15వ ఆర్థిక సంఘం నిధులను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయిస్తారు. ఈ మేరకు మొత్తం నిధుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 3.93 శాతమని అధికారులు మంత్రికి తెలిపారు.

## వివేకా హత్య కేసులో కీలక పరిణామం

*సుప్రీంలో అప్లికేషన్ దాఖలు చేసిన సునీతారెడ్డి*



న్యూఢిల్లీ: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి దర్యాప్తుపై సీబీఐ కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీతారెడ్డి.. సుప్రీంలో అప్లికేషన్ దాఖలు చేశారు. వివేకా హత్య కేసులో పరిమితంగా, పాక్షికంగా సీబీఐ దర్యాప్తునకు ట్రయల్ కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. దీంతో కోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంను సునీతారెడ్డి ఆశ్రయించారు. ట్రయల్ కోర్టు పాక్షికంగా మాత్రమే సీబీఐ దర్యాప్తునకు అనుమతి ఇవ్వడం, కేవలం ఇద్దరి పాత్రలపైనే విచారణ జరపాలని ఆదేశించడం వంటి అంశాలను.. సునీత తన అప్లికేషన్‌లో పేర్కొన్నారు. గతం లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ట్రయల్ కోర్టు విచారణ జరపలేదని, తాము లేవనెత్తిన అంశాలకు విరుద్ధం గా పాక్షిక ఆదేశాలు ఇచ్చారని ఆమె తెలిపారు. దీంతో తాజా అప్లికేషన్‌తో పాటు పాత పిటిషన్లను విచారించేందుకు ధర్మాసనం ఈనెల 20కి వాయిదా వేసింది. గతంలో సీబీఐ విచారణ కొనసా గించే అంశంపై మూడు నెలల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు.. సుప్రీం ధర్మాసనం ఆదేశించిన సంగతి తెలిసిం దే. అయితే ఆ ఆదేశాలను పాటించకుండా ట్రయల్ కోర్టు పాక్షిక ఆదేశాలు ఇవ్వడం సరికాదని సునీత తరపున న్యాయవాది సుప్రీం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సునీత దాఖలు చేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణ జరిపి తదుపరి విచారణను వచ్చే మంగళవారం జనవరి 20కి వాయిదా వేసింది.

# దేవాలయాలపై కుట్రలు చేస్తే గుణపాఠం చెబుతాం

- భక్తుల మనోభావాలతో ఆడుకుంటే క్షమించేది లేదు
- తిరుమల పవిత్రత దెబ్బతీసేలా జగన్‌రెడ్డి కుట్రలు
- ఖాళీ సీసాలు పెట్టి నింద వేయాలనుకున్నారు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం




అమరావతి(చైతన్యరథం): దేవాలయాల పవిత్రతను దెబ్బ తీసేలా జగన్ రెడ్డి కుట్రలు చేస్తే క్షమించే ప్రసక్తే లేదని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరిం చారు. మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ హిందువులు అత్యంత పవిత్రంగా భావించే తిరుమల వెంకటేశ్వర స్వామి క్షేత్రాన్ని అపవితం చేసేందుకు కుట్రలు చేస్తున్నాడని మండిపడ్డారు. భూమన కరుణాకర్ రెడ్డి అనుచరులు ఖాళీ మద్యం సీసాలను తిరుమల కొండపైకి తీసుకెళ్లి తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. సీసీ కెమెరాలు ఖాళీ మద్యం బాటిలను తీసుకెళ్లిన వివరాలు బయటపడడంతో తేలు కుట్టిన దొంగల్లా మిన్నకుండి పోయారు. గత ఐదేళ్లు కమీషన్ల కక్కుర్తితో ప్రపంచవ్యాప్తంగా హైందవులు అత్యంత పవిత్రంగా భావించే వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని కల్తీ చేశారు. పరకామణిలో ప్రజలు సమర్పించిన కానుకలను కొట్టేసి దాన్ని చిన్న దొంగతనం అంటూ సమర్థించారు. గోశాలలో ఆవులు చనిపోతున్నాయంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేశారు. దుర్గమ్మ ఆలయంలో వెండి రధాలు కొట్టేశారు. రామతీర్థంలో శ్రీరాముని విగ్రహ శిరస్సు ఛేదించారు. తిరుమల స్వామివారికి భక్తులు ఇచ్చిన తల నీలాలు, శాలువాలు సహా అన్నింట్లో కుంభకోణాలకు పాల్పడ్డారు. తిరుమల వెంకటే శ్వర స్వామిని నల్లరాయి అంటూ అవమానించారు. గత ఐదేళ్లలో జగన్ రెడ్డి తిరుమల సహా దేవాలయాల విషయంలో చేయని అరాచకం లేదు. చివరికి గోవిందరాజుల స్వామి గోపురానికి తాపడం వేసేందుకు భక్తులు సమర్పించిన 50 కిలోల బంగారాన్ని కూడా మాయం చేశారు. గత ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క సారి కూడా కుటుంబంతో కలిసి స్వామివారికి వస్త్రాలు సమర్పించలేదు. డిక్లరేషన్ ఇమ్మంటే ఏకంగా దేవాలయాలపైనే నిందలేశాడు. అణువణువునా హైందవ సంప్రదాయాలను భక్తుల మనోభావాలను దెబ్బతీయటమే కాకుండా.. ఇప్పుడు తిరుమల పవిత్రతపై కుట్రలు చేస్తున్నారు. జగన్‌రెడ్డి గతంలో తిరుమలకు ఏడుకొండలు ఎందుకు..రెండు కొండలు చాలు అన్న వ్యక్తులు ఏమయ్యారో కాస్త తెలుసుకోవాలని హితవుపలికారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి విషయంలో కుట్రలు చేస్తాం రాజకీయాలు చేస్తానంటే క్షమించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## అప్పల సూర్యనారాయణకు ఘన నివాళి

*- టీడీపీ కేంద్ర కార్యాలయంలో సంతాపం*



మంగళగిరి(చైతన్యరథం): హఠాన్మరణం చెందిన టీడీపీ సీని యర్ నాయకులు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారా యణకు పార్టీ పార్టీ కేంద్ర కార్యాలయంలో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పార్టీ నాయకులు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అప్పల సూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడు తూ గుండ అప్పల సూర్యనారాయణ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబసభ్యులకు తమ సానుభూ తిని తెలిపారు.

## పండుగకు రెండు ప్రత్యేక రైళ్లు



ఏలూరు(చైతన్యరథం): సంక్రాంతి పండుగకు జిల్లా మీదుగా రెండు ప్రత్యేక రైళ్లను నడపడానికి రైల్వే అధికారులు చర్యలు చేపట్టారు. చర్లపల్లి- కాకినాడ (07480) టౌన్ రైలును ఈ నెల19వ తేదీన నడపనున్నారు. చర్లపల్లిలో ఉదయం 10 గంటలకు బయలుదేరి రాత్రి 9.30 గంటలకు కాకినాడ చేరుకుంటుంది. కాకినాడ టౌన్ - చర్లపల్లి (07481) రైలు ఈనెల 19వ తేదీన రాత్రి 11:15 గంటలకు కాకినాడ టౌన్‌లో బయలు దేరి మరుసటి రోజు ఉదయం 11:45 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుంది. ఈ రైళ్ళు నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ళ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, గుడివాడ, కైకలూరు, ఆకివీడు, భీమవరం టౌన్, తణుకు, రాజమండ్రి సామర్లకోట స్టేషన్లలో ఆగనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

**విజయవాడ - విశాఖపట్నం మధ్య జనసాధన్..**

విజయవాడ - విశాఖపట్నం మధ్య ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉన్న దృష్ట్యా జనసాధన్ ప్రత్యేక రైళ్ళను (అన్ రిజర్వుడ్) నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. విశాఖపట్టణం - విజయవాడకు (08567), విజయ వాడ - విశాఖపట్నానికి (08568) జనవరి 13, 14, 16, 17, 18 తేదీలలో నడుపుతున్నట్లు తెలిపారు. ఈ రైళ్ళు విశాఖపట్నం, దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లి గూడెం, ఏలూరు, గన్నవరం, విజయవాడ స్టేషన్లలో ఆగనున్న ట్లు రైల్వే అధికారులు వెల్లడించారు.

# ద్వారకానాథ్‌రెడ్డి అనుచరుల అక్రమాలు

- తప్పుడు పత్రాలతో భూమి ఆక్రమణ
- ప్రజావినతుల్లో బాధితుడి ఆవేదన
- అర్జీలు స్వీకరించిన పరుచూరి అశోక్‌బాబు





మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు అర్జీలు స్వీకరించారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం గూడుపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్ అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామ పరిధిలో సర్వే నెం.1 నుంచి సుమారు 200 వరకు 250 ఎకరాల వరకు సోత్రీయం భూములు ఉన్నా యి. ఈ భూములు గ్రామంలోని పేద ప్రజలకు పంపిణీ చేయాల్సి ఉండగా గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి అనుచరులు తహసీల్దార్ శ్రీనివాసులు ద్వారా అక్రమంగా పట్టాలు మంజూరు చేశారు. అయితే సదరు పట్టాదా రులు తమ గ్రామానికి చెందిన వారు కాదని గ్రామంలోని నిజమైన పేదలకు అన్యాయం జరిగింది. విచారణ జరిపి అక్రమంగా మంజూరు చేసి న పట్టాలను రద్దు చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.

**భూమిని ఆక్రమించారు.**

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన చల్లగిరి అంకమ్మరావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ పూర్వీకులు సంపాదించిన 3 ఎకరాల 40 సెంట్ల భూమిని కొందరు వ్యక్తులు డూప్లికేట్ డాక్యుమెంట్లు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి అక్రమంగా సాగు చేస్తు న్నారు. పుల్లా సాగర్, పుల్లా జ్యోతి, పుల్లా ఇన్నయ్య, సూరె పద్మా వతి, కూరపాటి రమాదేవి అనే ఐదుగురు కలిసి ఈ అక్రమానికి పాల్పడుతున్నారు. ఈ విషయంపై గత తొమ్మిదేళ్లుగా తహసీల్దా రు, పోలీస్‌స్టేషన్, సత్తెనపల్లి ఆర్డీవో, రాజుపాలెం తహసీల్దారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసు కోలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.

**భూమికి అడ్డుపడుతూ వేధిస్తున్నారు**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వెంకటరత్నం గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలో 44 సెంట్ల భూమి ఉంది. దానిలో 40 సెంట్లు అక్రమంగా అమ్మేశారు. చట్టబద్ధంగా తమకు రావాల్సిన 4.5 సెంట్ల భూమికి దారి లేకుండా చేశారు. అయితే ఆ 4.5 సెంట్లకు వెళ్లే అడ్డదారిని కూడా అక్రమంగా తమ వైపుకు తిప్పుకుని, తమను తమ కుటుంబసభ్యులను నిరంతరం ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆ స్థలం కొనుగోలు చేసిన వారు తమను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జర గలేదు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

**కేసులు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తున్నారు**

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కవుతారం గ్రామానికి చెందిన రోజా గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామం లో ఎం.నంచారమ్మ, హనుమంతరావు, హర్ష, ప్రణవి తమ ఇంట్లోకి చొరబడి కర్రలతో దాడి చేసి ఫొటోలు, వీడియోలు తీసి ఖాళీ పత్రాలపై బలవంతంగా సంతకాలు తీసుకున్నారు. కోర్టు కేసులు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తూ కత్తులతో ప్రాణహాని హెచ్చరికలు చేసి ఇంటి నుంచి బయటకు గెంటివేసి పూర్వీకుల ఆస్తిని అక్రమంగా ఆక్రమించుకున్నారు. ఈ వ్యవహారంలో కొంత మంది పోలీస్ సిబ్బంది నిందితులకు సహకరించారు. తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

**భూ ఆక్రమణ యత్నం**

పల్నాడు జిల్లా గురజాల మండలం జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.1291/3సీడీ-0.53 సెంట్లు, 1291/322- 0.14 సెంట్లు, 1291/3ఏ- 0.18 సెంట్లు మొత్తం 0.85 సెంట్ల భూమిని గురజాల శివారులో చట్టబద్ధంగా కొనుగో లు చేశాను. అయితే సాంబిరెడ్డి, అతని అన్నదమ్ములు కలిసి పొలంలో ఉన్న ముళ్లకంచెలు తొలగించి గట్లు చెడగొట్టి భూమిని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా తనను భూమిలోకి వెళ్లనీయకుండా బెదిరింపులకు పాల్పడుతూ, దాడులకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

చైతన్యరథం

# బీఆర్ఎస్ నేతలతో జగన్‌కున్న ఒప్పందం ఏమిటి?

- సీమ ఎత్తిపోతలను ఆపించానని హరీష్ చెబుతున్నారు
- ఆయన వ్యాఖ్యలపై ఎందుకు మౌనంగా ఉన్నారు
- ఆ పార్టీ నాయకులతో చీకటి రహస్యాలు ఉన్నాయా?
- వరద నీటిని రాయలసీమకివ్వడం అన్యాయమా?
- ఆ ప్రాంతం అభివృద్ధి సీమ బిడ్డగా మీకిష్టం లేదా?
- కేసీఆర్‌తో మీకు విడదీయరాని బంధం
- అందుకేనా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు
- క్షుద్ర రాజకీయాలు మానుకోకుంటే గల్లంతే
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం

పెనుకొండ(చైతన్యరథం): రాయలసీమను సస్య శ్యామలం చేయాలని సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తుంటే, రాయలసీమ బిడ్డగా సహకరించడం మానేసి జగన్ విషం కక్కుతున్నారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజమెత్తారు. స్వార్థ రాజకీయాల కోసం అన్నదమ్ముల్లా ఉండే తెలంగాణా, ఏపీ ప్రజల మధ్య బీఆర్ఎస్ నేతలతో కలిసి చిచ్చుపెడుతున్నారు. కోర్టులో కేసులు వేసి రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నేనే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు హరీష్‌రావు అంటుంటే వైసీపీ బ్యాచ్ ఎందుకు ఖండించలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలతో జగన్, వైసీపీ నాయకులకు ఉన్న చీకటి ఒప్పందం ఏమిటి? అని ప్రశ్నించారు. పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో మంగళ వారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఏపీలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో, నదుల అనుసంధానంలో సీఎం చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణాలోని రాజకీయ పక్షాలు తమ ఉనికి కోసం సీఎం చంద్రబాబు పేరును పావుగా చేసుకుని క్షుద్ర రాజకీయాలు చేస్తున్నాయన్నారు. రాయలసీమ బిడ్డగా వాటిని ఖండించాల్సిన జగన్, తన కరపత్రం మీడియా ద్వారా సీఎం చంద్రబాబుపైనా, కూటమి ప్రభుత్వంపైనా విషం కక్కుతున్నారని మండిపడ్డారు.



బీఆర్ఎస్ నేతలతో జగన్‌కున్న ఒప్పందం ఏమిటి?

కోర్టులో కేసుల వేసి, రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తానే ఆపించానని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్‌రావు ప్రకటించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలపై జగన్, ఆయన బ్యాచ్ ఎందుకు స్పందించలేదని స్పందించలేదన్నారు. రాయలసీమకు జలాలివ్వకుండా బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతుంటే, ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. వారితో జగన్ కున్న చీకటి ఒప్పందం ఏమిటని నిలదీశారు. బీఆర్ఎస్ నేతలతో జగన్‌కు విడదీయరాని బంధం ఉంది..తాడేపల్లిలోని ఆయన ప్యాలెస్ ముందు కేసీఆర్‌తో కలిసి ఉండే భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారని తెలిపారు. అందుకు సంబం ధించిన క్లిప్పింగ్‌ను మంత్రి సవిత ప్రదర్శించారు. నాంపల్లి కోర్టుకు జగన్ వెళ్లినప్పుడు బీఆర్ఎస్ నేతలు అక్కడ భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలుకుతారన్నారు. కేసీఆర్ ఖమ్మం జిల్లాకు వస్తే అక్కడ వైసీపీ నాయకులకు ఆయనకు స్వాగతం పలుకుతారని, వారి మధ్య అపూర్వ బంధం ఉందనడానికి ఇంత కంటే నిదర్శనం ఇంకేమి కావాలి. జగన్ అసమర్థత వల్లే రాయల సీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోయిందని బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలతో మరోసారి బయటపడిందని తెలిపారు.

**రాయలసీమకు వరద జలాలివ్వడం అన్యాయమా?**

వెనుకబడిన రాయలసీమను సస్య శ్యామలం చేయడానికి సీఎం చంద్రబాబు సముద్రంలో కలిసిపోతున్న గోదావరి వరద జలాలివ్వాలని సంకల్పించారని తెలిపారు. సముద్రంలో కలిసిపో తున్న మూడు వేల టీఎంసీల్లో రెండొందల టీఎంసీలు రాయల సీమకు ఇవ్వాలని నిర్ణయిస్తే..అదేదో తెలంగాణాకు పెద్దఎత్తున అన్యాయం జరుగుతున్నట్లు బీఆర్ఎస్ నేతలు హడావిడి చేస్తున్నా రు. సముద్రంలో వృథగా కలిసిపోతున్న జలాలను రాయలసీమకు ఇవ్వడం అన్యాయమా? అని ప్రశ్నించారు. ఇదే విషయం బీఆర్ఎస్ నేతలను జగన్ ఎందుకు ప్రశ్నించడంలేదన్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం వైసీపీ, బీఆర్ఎస్ నాయకులు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్నారని విమర్శిం చారు. మొదటి అపెక్స్ మీటింగ్‌లో అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్‌ను ఒప్పించి సీఎం చంద్రబాబు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీల నీటిని హక్కుగా సాధించారన్నారు. జగన్ హయాంలో జరిగిన రెండో అపెక్స్ మీటింగ్‌లో ఏపీ ప్రయోజనాలను కేసీఆర్ కు తాకట్టుపెట్టరన్నారు. ఫిఫ్టీ ఫిఫ్టీ అంటూ కేసీఆర్ చేసిన డిమాం డ్లను గట్టిగా తిప్పికొట్టకుండా మౌనం వహించిన జగన్ రాయల సీమకు, రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని మండిపడ్డారు. రాయలసీమ ప్రాంత అభివృద్ధే సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ ప్రాంతాన్ని అన్ని రంగాల్లోనూ ముందుంచు తామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసును ఏసీబీ కోర్టు కొట్టేయడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసు నుంచి సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయట పడ్డారని, నీతికి, నిజాయితీకి నిలువుటద్దం చంద్రబాబు అని కొనియాడారు. స్కిల్ కేసు తప్పుడు కేసు అని దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలంతా గట్టిగా నమ్మారు. వారి నమ్మకమే ఇప్పుడు నిజమైందని వ్యాఖ్యానించారు.

# జిల్లాలో ఎరువుల కొరతా లేదు



**కావాలని వదంతులు సృష్టిస్తున్నారు.**
**గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి**
**చాట్రాయిలో ఎరువుల నిల్వల ఆకస్మిక తనిఖీ**

ఏలూరు(చైతన్యరథం): జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరతా లేదని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. చాట్రాయి మండలం నరసింహారావుపాలెంలోని ప్రాథమి క వ్యవసాయ పరపతి సంఘాల గోడౌన్‌ను, ఎరువుల దుకాణా లను మంత్రి మంగళవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్లలో ఉన్న ఎరువుల నిల్వలు, రిజిస్టర్లను మంత్రి పరిశీలించారు. అక్కడకు వచ్చిన రైతులను వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. చాట్రాయి మండ లం నరసింహారావుపాలెంలో రైతులకు అవసరాలకు సరిపడిన ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఇంకా అవసరమైతే ఎరువులను అందుబాటులోకి తీసుకువస్తామని, ఎరువుల విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. కొందరు కావాలని ఎరువుల కొరత ఉందని వదంతులను సృష్టిస్తున్నారని, రైతులు వాటిని నమ్మవద్దన్నారు. రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందని, రైతుల సమస్యలను ముందుగానే తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుం దన్నారు. జిల్లాలో ఎటువంటి ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోమని వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులను ఆదేశిం చడం జరిగిందని, అధికారులు కూడా 10 రోజులకు సరిపడా ఎరువుల నిల్వలను బఫర్ స్టాక్‌గా నిల్వ ఉంచుతూ, ఎక్కడైనా ఎరువుల కొరతను ముందుగానే గుర్తించి అక్కడకు వెంటనే ఎరు వులను సరఫరా చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఎరువులను మంత్రి స్వయంగా ఎరువులకు అందజేశారు.

## సంక్రాంతి నాటికి

# రైతుల ఖాతాల్లో రూ.10 వేల కోట్లు

- స్పీడ్ ఆఫ్ డెలివరీ గవర్నెన్స్‌కు నిదర్శనం
- ధాన్యం కొనుగోలులో చారిత్రక విజయం
- అమరావతిపై జగన్మోహన్‌రెడ్డిది దుష్ప్రచారం
- పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్
- ప్రజలకు, రైతు సోదరులకు పండుగ శుభాకాంక్షలు

తెనాలి(చైతన్యరథం): ఖరీఫ్ సీజన్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్దేశం చిన 50 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను, రాష్ట్రంలో ఇప్పటి వరకు 6,76,848 మంది రైతుల నుంచి 41.27 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఇప్పటికే రూ.9,789 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయగా, సంక్రాంతి పండుగ నాటికి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా రూ.10,000 కోట్లకు పైగా ధాన్యం కొనుగోలు చెల్లింపులు పూర్తవుతాయని పేర్కొన్నారు. తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మంత్రి మాట్లా డుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, వేగంగా, సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర చరిత్రలోనే ఒక కొత్త మైలురాయిని సాధించిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కష్టపడి పండించిన ధాన్యానికి నెలల తరబడి డబ్బులు రాక రైతులు దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని విమ ర్శించారు. రైతులకు చెల్లించాల్సిన రూ.1,674 కోట్ల బకాయిలను పెండింగ్‌లో ఉంచిన ఘనత గత జగన్‌రెడ్డి ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు. ఈ పరిస్థితులకు పూర్తిగా భిన్నంగా, కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేసిందన్నారు. రైతుకు నచ్చిన మిల్లులోనే ధాన్యం విక్రయించే స్వేచ్ఛ కల్పించినట్లు తెలిపారు.



**జిల్లాల వారీగా అద్భుత పురోగతి**

గుంటూరు జిల్లాలో గత ప్రభుత్వ చివరి ఏడాదిలో 552 మంది రైతుల నుంచి 5,913 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొను గోలు కాగా, ఈ ఏడాది కూటమి ప్రభుత్వం 11,700 మందికి పైగా రైతుల నుంచి 76,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. ఉభయ గోదావరి జిల్లాల్లో 98 శాతం, కాకినాడ జిల్లాలో 97 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ చివరి సంవత్సరంలో తెనాలి నియోజక వర్గంలో కేవలం 29 మంది రైతుల నుంచి 288 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి రూ.63 లక్షలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అదే సమయంలో కూటమి ప్రభుత్వం ఈ ఏడాది ఇప్పటివరకు 3,884 మంది రైతుల నుంచి 23,463 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.51 కోట్ల 76 లక్షలను 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. 29 మంది రైతులు ఎక్కడ–3,884 మంది ఎక్కడ? రూ.63 లక్షలు ఎక్కడ– రూ.51.76 కోట్లు ఎక్కడ? ఈ లెక్కలే పాలనలో వచ్చిన మార్పును స్పష్టంగా చూపిస్తున్నాయని మంత్రి వ్యాఖ్యా నించారు. రైతులు ఇబ్బంది పడకుండా తొలిసారిగా ప్రత్యేక రైలు సదుపాయం కల్పిం చి కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి ధాన్యం తరలింపు చేపట్టామని తెలిపారు. తొలిసారిగా ఇంటర్–డిస్ట్రిక్ట్ మూమెంట్ అమలు చేయడంతో వారంరోజుల్లోనే క్వింటాలుకు రూ.300––400 వరకు గిట్టుబాటు ధర పెరిగిందని తెలిపారు. దాదాపు 78 శాతం మంది రైతులకు నాలుగు గంటల్లోనే చెల్లింపులు జరిగాయని స్పష్టం చేశారు. ప్రగతి బాటలో ముందుకు సాగుతున్న ప్రభుత్వం పై అనవసర రాజకీయ విమర్శలు చేస్తూ, అమరావతి రాజధానిపై ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఇప్పటికీ దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు, రైతు సోదరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి

**●సంక్షేమం - అభివృద్ధి - సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**●నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి**

**●రూ.3 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**



టెక్కలి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామ పంచాయతీలు సమగ్రంగా అభివృద్ధి చెందుతున్నాయని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించి రూ. 3కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. సీసీ రహదారుల ప్రారంభం, శంకుస్థాపనలు, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులకు బట్టలను, నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కొనియాడారు. సంబంధిత శ్రామిక వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కరోనా వంటి సంక్లిష్ట సమయంలో కూడా ప్రాణాలను లెక్కచేయకుండా పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి సేవలందించారని గుర్తు చేశారు.

**సులభ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన**

ప్రజల సౌకర్యార్థం టెక్కలిలో సులబ్ కాంప్లె శంకుస్థాపన చేశారు. నియోజకవర్గ కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్సు పనులకు శంకుస్థాపన చేశారు. స్థానికుల నుంచి వచ్చిన విన్నపాలను పరిగణించిన మంత్రి అచ్చెన్నాయుడు మొన్నటి వేళ ఇక్కడ సులభ్ కాంప్లెక్సు నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, ప్రజల ఇబ్బందులను పరిష్కరిస్తూ.. సంబంధిత పనులకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతానికి వచ్చే ప్రయాణికులు సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం ఎంతగానో ఉపయోగపడనుంది. శంకుస్థాపన నేపథ్యంలో పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి అచ్చెన్న ఆదేశాలు ఇచ్చారు. మంత్రి అచ్చెన్న చొరవపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లాంఛనాలతో మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు



అరసవల్లి (చైతన్యరథం): మాజీ మంత్రివర్యులు, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలకు మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. అరసవల్లి స్మశాన వాటికలో ఈ అంతిమ ఘట్టం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు అధికారిక లాంఛనాలతో ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని మంత్రి అచ్చెన్న గుర్తు చేసుకున్నారు. నిరాడంబర తత్వానికి నిదర్శనంగా జీవించినంత కాలం ఒకే పార్టీతో అనుబంధం సాగించిన గొప్ప మనిషిగా ఆయన్ను కీర్తించారు. తెలుగు దేశం పార్టీ నిబద్ధతకు తార్కాణంగా నిలిచిన గొప్ప నాయకుడ్ని కోల్పోవడం ఎంతో బాధాకరమని అశ్రునివాళులు అర్పించారు. గుండ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ధైర్యం నింపారు. కార్యక్రమంలో శాసనసభ్యులు కళా వెంకట్రావు, బగ్గు రమణ మూర్తి, కూన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కంటతడి పెట్టుకుంటున్న కళా వెంకట్రావు

# తెలుగువారి ప్రతీకగా నిలుస్తున్న సంక్రాంతి సంబరాలు

**● మెగా క్రికెట్ టోర్నమెంట్ గెలుచుకున్న జట్టు సభ్యులకు బహుమతులు అందజేసిన పీయూసీ ఛైర్మన్**



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గం కొత్తూరు మండలం ఓండ్రుజోల గ్రామాంలో సంక్రాంతి సంబరాలలో ఘనంగా నిర్వహించారు. బామిడి సుశీలమ్మ జ్ఞాపకార్థంగా నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ నిర్వహించారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో గెలుపొందిన మొదటి మూడు జట్లకు రాష్ట్ర పీయూసీ ఛైర్మన్, అమదలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంబరాలు తెలుగువారి ప్రతీకు మారుపేరుగా నిలుస్తాయని అన్నారు. తెలుగు వారు ఎక్కడున్న ఈ పండుగకు ఇక్కడకు వచ్చి మనతో పండుగను జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, ఒడిస్సా గజపతి జిల్లా పర్లాకిమిడి శాసనసభ్యులు రూపేష్ పాణిగ్రహి, బిజెడి సీనియర్ నాయకులు తిరుపతి పాణిగ్రహి, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బామిడి సుశీలమ్మ సేవాభావాన్ని స్మరించుకుంటూ, ఇలాంటి క్రీడా పోటీలు గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయుకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# అప్పల సూర్యనారాయణకు బగ్గు రమణమూర్తి నివాళి



అరసవల్లి (చైతన్యరథం): మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ ఆకస్మిక మరణం పట్ల నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం పట్టణంలో, అరసవిల్లి వారి స్వగృహంలో గుండ అప్పల సూర్యనారాయణ పార్థివ దేహానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గుండ అప్పల సూర్యనారాయణ ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా, మంత్రిగా ప్రజల మన్ననలు పొందారని, ఆయన సేవలు జిల్లా రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి మరణం రాజకీయ రంగానికి, ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాకు తీరని లోటని అన్నారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గుండ అప్పల సూర్యనారాయణకి నివాళు లర్పించారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులను ఆదుకుంటాం

**● నిరాశ్రయులైన బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, నగదు అందజేసిన ఎమ్మెల్యే శిరీష దేవి**



రంపచోడవరం (చైతన్యరథం): బాధితులను అన్నివేళలా ఆదు కుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి ఛైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలం పిడతమామిడి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ బాధితులను మంగళవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుల వేదనను చూసిన ఆమె కన్నీరు పెట్టుకున్నారు. నిరాశ్రాయులైన వారికి ప్రభుత్వం ద్వారా అందే సదుపాయాలు కల్పించి ఆదుకుంటామన్నారు. పూర్తిగా గృహాలు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బాధితులైన గంజిటి భూషణం, గంజిటి ప్రభాకర్, రాజుల కుటుంబాలకు తన వంతుగా గంగవరం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సహాయం చేశారు. తరచూ ఇలాంటి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వైపరీత్యాలు ద్వారా చాలా నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యకం చేశారు. విద్యుత్ సిబ్బంది వీటి నివారణపై అవగాహన చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే రెండు లక్షలు రూపాయలు నగదు బంగారం, సర్వం కాలిపోయి కన్నీరు మున్నీరుగా వాపోయారు. దీనితో ఎమ్మెల్యే వారి కన్నీరు పెట్టుకొని ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. అలాగే వారికి నిత్యావసర వస్తువులు, నగదు, దుస్తులు, అందజేశారు. అలాగే వారికి అన్ని విధాలుగా ఆదు కుంటామని భరోసా కల్పించారు.

**ఫ్లోరైడ్ బాధితులకు అండగా ఉంటాం**

ఫ్లోరైడ్ బాధితులకు ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా ఆదుకుంటామని రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి ఛైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవిఅన్నారు. గంగవరం మండలం పిడత మామిడి సుబ్బయమ్మ పేట కాలువవీధిలో ఇటీవల కాలంలో కాలు ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సేనాపతి వీరబాబు తెదేపా కార్యకర్త కుటుంబ సభ్యులను మంగళవారం ఆమె పరామర్శించారు. స్థానిక ప్రజలు మంచినీటి సదుపాయలు లేక రహదారి సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నట్లు ఆమె దృష్టిలో పెట్టగా స్పందించిన ఆమె నివారణ చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎక్కువమందికి కాళ్ళు వంకరగా అవుతున్నాయని నడవలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు వారి యొక్క కాళ్ళను ఆమెకు చూపించారు. వెంటనే స్పందించిన ఆమె RWS, వైద్య శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడి వెంటనే వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. నీటి పరీక్షలు చేసి త్వరగా నివేదిక తనకు ఇవ్వాలని సూచించారు. ఫ్లోరైడ్ సమస్య ఉన్నట్టుగా పలువురు తెలుపగా ఫ్లోరైడ్ పరీక్షలు చేయించి అందరికీ నాణ్యమైన తాగునీరు, వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆమె వెంట గంగవరం మండలపార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి, సొసైటీ ఛైర్మన్ పాము అర్జున్, రాష్ట్ర రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ సర్పంచ్ కారం పరమేష్ దొర, తెదేపా నాయకులు సేనాపతి రాంబాబు, ముర్ల రామ కిషోర్ రెడ్డి, సింగిరెడ్డి ప్రసాద్ రెడ్డి, రెడ్డి వేణుగోపాల్ రెడ్డీ, జగ్గు కాటమస్వామి, కనిగిరి సుబ్బు, సింహాద్రి శ్రీ పాండు, చలుమర్తి బాపిరెడ్డి, బూడిన శివ, నిడమర్తి శ్రీను, సేనాపతి త్రిమూర్తులు, వర్రే శ్రీను,పేనేటి లక్ష్మణ రెడ్డి, కారం రాజ్ కుమార్ దొర, మరియు పిడతమామిడి, వేములోవ గ్రామకార్యకర్తలు, గంగవరం తహసీల్దార్ ఎష్ట్ర శ్రీనివాసరావు, పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సమ్మేళనమే భోగి పండుగ



పల్లెటూరులు చలి దుప్పటి కప్పుకున్నాయి. మంచు పొరలు గ్రామాన్ని దాచేస్తున్నాయి. అందుకే ప్రకృతిలో ప్రతిదానికి ఒక యాక్షన్ ఉంటే.. దానికి రియాక్షన్ కూడా కచ్చితంగా ఉంచే తీరుతుంది. చలికాలం అందాన్ని వీక్షించాలి.. కానీ అదే చలి ఎక్కువైతే ఆరోగ్యానికి ఇబ్బంది తప్పదు. అందుకే మన సంస్కృతి, సాంప్రదాయాలను పండుగలతో జోడించారు. అందులో చాలా ముఖ్యమైంది ఈ సంక్రాంతి. పెద్ద పండుగకి తొలి సంకేతం భోగి. చలి చప్పుళ్ల మధ్య తెల్లవారుజామున ఊళ్లన్నీ వెలుగుల్లో మునిగిపోతాయి. ఇళ్ల ముందు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మల మధ్య నిప్పురవ్వలు ఎగిసిపడతాయి. ఇదే భోగి. సంక్రాంతి సంబరాలకు తొలి శుభారంభం. కేవలం సంప్రదాయం కాదు... తరతరాల విశ్వాసం, ఆరోగ్య విజ్ఞానం, ఆధ్యాత్మిక సంకల్పం మేళవించిన పర్వదినం భోగి. అయితే ఈ సారి వచ్చే భోగి చాలా విశేషమైంది మాత్రమే కాదు చాలా అరుదైంది కూడా. ఎందుకంటే... భోగి అనంతరం సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడు. ఇది దేవతల పగలు ప్రారంభమయ్యే శు భకాలంగా భావిస్తారు. చీకటి నుంచి వెలుగులోకి... శీతాకాలం నుంచి ఉత్సాహకాలానికి... బాధల నుంచి ఆశల వైపు సాగే మార్పుని భోగి సూచిస్తుంది. ఆధ్యాత్మికంగా చూస్తే, దక్షిణాయనంలో ఎదురైన కష్టనష్టాలను మంటల్లో దహనం చేసి, ఉత్తరాయణంతో సుఖసంతోషాలను స్వాగతించడమే భోగి తత్త్వం.

భోగి.. 'భగ' అనే మూలపదం నుంచి పుట్టింది ... వేడి పుట్టించే శక్తికి ప్రతీక భోగి. ధనుర్మాసంలో చలి తీవ్రత అధికంగా ఉండే వేళ, శరీరాన్ని రక్షించుకునే ప్రకృతి సిద్ధమైన మార్గమే భోగి మంటలు. ఈ మంటలు వెచ్చదనానికే కాదు... గాలిని శుద్ధి చేసి, శరీరాన్ని ఉత్సాహంతో నింపే ప్రక్రియగా పూర్వీకులు భావించారు. ఆవుపేడ పిడకలు, రావి, మామిడి, మేడి వంటి ఔషధ గుణాలు కలిగిన చెట్ల బెరళ్లను కాల్చడం వెనుక ఆరోగ్య శాస్త్రం దాగి ఉంది. నెయ్యి సమర్పణతో వెలువడే పొగను పీల్చడం వల్ల నాడీవ్యవస్థ చైతన్యవంతమవుతుందని ఆయుర్వేదం చెబుతుంది. అందుకే భోగి మంటలు కేవలం చలికాచుకోవడానికి మాత్రమే అని చూడకుండా... జీవశక్తికి ఆహ్వానంగా భావించాలి.

# అందుబాటులోకి కొత్త ఫ్లైఓవర్... తగ్గనున్న ప్రయాణ సమయం

అరకు (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏపీలో పలు జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. ఈ క్రమంలోనే జాతీయ రహదారి 516ఈ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. అరకు ప్రాంతంలో ఈ రహదారి పనులు దాదాపుగా పూర్తి కావొచ్చాయి. హుకుంపేట నుంచి కొత్తభల్లుగూడ వరకూ నేషనల్ హైవే పనులు 98 శాతం పూర్తయ్యాయి. దీంతో వాహనాలు ఈ మార్గంలో రయ్ మంటూ దూసుకెళ్తున్నాయి. మరోవైపు అరకు సమీపంలోని రైల్వేట్రాక్ మీదుగా నిర్మించిన ఫ్లైఓవర్ కూడా వాహనదారులకు అందుబాటులోకి వచ్చింది. ఈ ఫ్లైఓవర్ మీద వాహనాల రాకపోకలకు అధికారులు అనుమతి ఇచ్చారు. అలాగే అరకులోయ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద కొన్ని చిన్న చిన్న పనులను పూర్తిచేయాల్సి ఉందని అధికారులు చెప్తున్నారు. మరోవైపు జాతీయ రహదారి 516ఈ పనులను రాజమహేంద్రవరం నుంచి విజయనగరం వరకు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా పాడేరు- అరకు మధ్య మొదటి దశ నిర్మాణ పనులు పూర్తి చేశారు. కొన్ని ప్రాంతాలలో వంతెనలకు అప్రోచ్ రోడ్ల నిర్మాణం కూడా జరుగుతోంది. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వివిధ ప్రాంతాలకు ప్రయాణ సమయం తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు. ఈ ప్రాజెక్టు పనులను ప్రపంచ బ్యాంకు అందిస్తున్న నిధుల సాయంతో చేపడుతున్నారు. జాతీయ రహదారి 516ఈ పనులు పూర్తి అయితే ఉత్తరకోస్తాంధ్ర ప్రాంతానికి అనుసంధానతను మెరుగుపడుతుంది. అలాగే పర్యాటకానికి ప్రోత్సాహం లభిస్తుంది. అరకు, బొర్రా వంటి పర్యాటక ప్రాంతాలకు మెరుగైన అనుసంధానం కలగటంతో పాటుగా.. ప్రయాణ సమయం తగ్గుతుందని అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం, విజయనగరం, అరకు, బొర్రా వంటి ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలోని పలు మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెరిగింది. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల నిర్మాణం, జాతీయ రహదారుల విస్తరణతో పాటుగా ఎయిర్‌పోర్టుల ఏర్పాటు దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. అలాగే వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా రాష్ట్రానికి నిధులు సమకూరుతున్నాయి.



# భూ సమస్యల పరిష్కారంలో సర్వే ఎంతో ఉపయోగపడింది

పెదపాడు (చైతన్యరథం): రాష్ట్ర ప్రజలు సంక్రాంతి పండుగను సంప్రదాయబద్ధంగా, ఉత్సాహంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని పెదవేగి మండలం దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రీ సర్వే ద్వారా రైతులకు రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో సర్వే ఎంతో ఉపయోగపడిందన్నారు. అంతకుముందు ఏలూరు రూరల్ మండలంలో ప్రభుత్వ ఉద్యోగులకు సంక్రాంతి కానుకలను ఆయన అందజేశారు.



# మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా 29 మందికి పదోన్నతి



నర్సీపట్నం (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని 29 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలకు మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి లభించింది. మంగళవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి పదోన్నతి పత్రాలను వారికి అందజేశారు.

నియోజకవర్గంలోని రెండు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో మొత్తం 29 అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంట్లో నర్సీపట్నం ప్రాజెక్టు పరిధిలో ఇద్దరు, మాకవరపాలెం మండలంలో 8 మంది కార్యకర్తలు ఉన్నారు. గొలుగొండు ప్రాజెక్టు పరిధిలోని గొలుగొండ మండలంలో 8 మంది, నాతవరం మండలంలో 11 మంది కార్యకర్తలకు ఈ పదోన్నతి దక్కింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ.. అంగన్వాడీ కార్యకర్తలు అంకితభావంతో పనిచేసి చిన్నారులు, తల్లుల ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

# ఉత్కంఠభరితంగా జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు

## ● క్రీడాకారులను ఉత్తేజపరిచిన మంత్రులు నిమ్మల, కొండపల్లి శ్రీనివాస్



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నాలుగు రోజులు పాటు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కప్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో, ధర్మారావు ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఈ పోటీలు క్రీడాభిమానులను ఆకట్టుకుంటున్నాయి. స్థానిక బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడాస్థలంలో నాలుగు రోజుల పాటు రాత్రింభవళ్లు ఫ్లడ్ లైట్ వెలుతురులో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో జట్లు 'నువ్వా- నేనా' అన్నట్టుగా తలపడుతున్నాయి. ప్రతి మ్యాచ్ చివరి క్షణం వరకూ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది.

పాలకొల్లులో జరుగుతున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలను రాష్ట్ర మంత్రులు డాక్టర్ నిమ్మల రామానాయుడు, కొండపల్లి శ్రీనివాసులు తిలకించారు. ఈ సందర్భంగా కబడ్డీ జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని వారిని అభినందించారు. సంక్రాంతి పండగ సమయంలో యువత కోడిపందాలు, జూదం వంటి దుష్ప్రవర్తనల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లించాలన్న లక్ష్యంతోనే మంత్రి రామానాయుడు గత 11 సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తూ జాతీయ స్థాయిలో వాలీబాల్, కబడ్డీ పోటీలు, మహిళల కోసం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు.

కీర్తిశేషులు ఆడిటర్ కలిదిండి రామరాజు స్మారకంగా జరుగుతున్న ఈ కబడ్డీ పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. ప్రతిభావంతమైన జట్లు పరస్పరం పోటీపడి అద్భుతమైన రైడ్లు, సమయోచిత టాకిల్స్‌తో తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. కబడ్డీ మైదానంలో క్రీడాకారుల పోరాట పటిమ, శారీరక దృఢత్వం, జట్టు సమన్వయం స్పష్టంగా కనిపించడంతో పాలకొల్లు క్రీడా ప్రాంగణం కబడ్డీకి కేరాఫ్‌గా మారింది.

# అధైర్యపడొద్దు... అండగా ఉంటాం

## ● అగ్ని ప్రమాద బాధితులకు ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ భరోసా



ప్రత్తిపాడు (చైతన్యరథం): అధైర్యపడొద్దు... అండగా ఉంటాం అని అగ్ని ప్రమాద బాదితులకు రాజ్యాసభ సభ్యుడు ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ హామీ ఇచ్చారు. నియోజకవర్గ పరిధిలోని రౌతులపూడి మండలం, రాఘవపట్నం పంచాయతీకి సంబంధించి సార్లశీక గ్రామంలో గత సోమవారం చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో గిరిజనులకు చెందిన 38 ఇళ్లు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం అందుకున్న ఎంపీ సానా సతీష్‌బాబు, ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ ప్రమాదస్థలికి చేరుకుని ఘటనకు చోటుచేసుకున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవోతో, సంబంధిత అధికారులతో మాట్లాడి, ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసుకొని వెంటనే నష్ట నివారణ చర్యలు చేపట్టే విధంగా మాట్లాడడం జరిగింది. విషయాన్ని వెంటనే ఎంపీ సతీష్ బాబు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు... బాధితులను ఆదుకునేందుకు అన్య చర్యలు చేపట్టాలని సూచించారని ఎంపీ సానా సతీష్‌బాబు తెలిపారు. పూర్తిగా కాలిపోయిన ఇండ్లన్నిటికీ కూడా కొత్త ఇల్లు వెంటనే నిర్మించేలాగా, మరియు తాత్కాలికంగా ఇండ్లు నిర్మించే వరకు వెంటనే షెడ్లు ఏర్పరిచే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ సహాయం కింద రూ.25,000 తక్షణ నగదు సహాయం, బియ్యం, నిత్యవసర వస్తువులు, దుప్పట్లు, టవల్స్, రగ్గులు, బట్టలు అందిస్తామన్నారు. ఇది పూర్తిగా గిరిజన తండా గ్రామం కావడంతో వారికి ఏ విధమైన ఇబ్బంది వచ్చినా వెంటనే స్పందించే విధంగా అక్కడ మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేశారు.



కొంతమంది వ్యక్తిగత ద్రవపత్రాలు కాలి పోవడం వల్ల వారికి వెంటనే ఆ పత్రాలు స్థానంలో కొత్తవి ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, కానీ ఆస్తి నష్టం భారీగా జరిగిందని, బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఎమ్మెల్యే సత్యప్రభ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్

◆ రూ.3.03 లక్షల చెక్కులు అందజేసిన మాజీమంత్రి నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆసరగా ఉంటుందని, వారికి వరమని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు వ్యాఖ్యానించారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నియోజకవర్గంలోని కొల్లూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురికి రూ.3.03లక్షల చెక్కలను బాధితులకు అందజేశారు. రాజకీయాలకు అతీతంగా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచి సహాయం అందించడమే ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం లక్ష్యమన్నారు. అనారోగ్యాలతో ఆసుపత్రిపాలై ఆసుపత్రి బిల్లులు మోయలేని భారమైన సందర్భంలో ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక సాయం వల్ల కుటుంబాలకు కొంత ఇబ్బందికర పరిస్థితులు తొలగిపోతాయన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా అందించే ఆర్థిక సాయం రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందజేయనున్నట్లు చెప్పారు. ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అయితే అనారోగ్యం బారినపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన బాధితులకు బిల్లులు తలకు మించిన భారమైన సందర్భంలో వారికి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పథకం పూర్తిగా పారదర్శకంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అందించడమే తమ లక్ష్యమని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు.

# వినుకొండ విఠంరాజుపల్లిలో వరుస దొంగతనాలు




వినుకొండ (చైతన్యరథం): వినుకొండ మండలం విఠంరాజుపల్లిలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. సోమవారం అర్ధరాత్రి AP16TD4792 నెంబర్ గల ఆటో లో ముగ్గురు యువకులు దొంగతనానికి వచ్చారు. వారిని స్థానికులు మేల్కొని అడ్డగించబోగా వాళ్ళని త్రోసుకొని ఆటోలో స్పీడ్‌గా వెళ్లిపోయారు. స్థానికులు వెంబడించగా ఆటో ని బోడిశంబునివారి పాలెం దగ్గర గల కాలువలో ఆటో ని విడిచిపెట్టి పరారయ్యారు. స్థానికులు ఆటోని గ్రామంలోకి తీసుకొని వచ్చారు. వినుకొండ పట్టణానికి ఆమడ దూరంలో ఉన్న విఠంరాజుపల్లి గ్రామంలో వరస దొంగతనాలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇలా దొంగతనాలు జరగడం కొత్త ఏమి కాదు ఒక సారి ఆటో, ఒకసారి బైక్, రెండు సార్లు గొర్రెలు పొట్టేళ్ళు ఇలా ఏది దొరికితే అది అర్ధరాత్రుళ్ళు పట్టుకెళ్తున్నారు. పగలు గస్తి కాయడం రాత్రుళ్ళు దొంగతనాలు చేయడం ఇలా అనేకసార్లు జరుగుతూనే ఉన్నాయి.. అనేకమంది గుర్తు తెలియని వ్యక్తులు పగలు తిరుగుతుండటంతో ఇంటి దగ్గర ఆడవాళ్లు ఒక్కరే ఉండాలంటే భయపడిపోతున్నారు. రాత్రుళ్ళు నిద్రపోతే ఏ వస్తువు పోతుందో అని భయపడి నిద్ర లేని రాత్రులు గడుపుతున్నారు. గ్రామంలో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇలాంటి దొంగతనాలు ఇక మీదట జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

●నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ "ఆళ్ళ"



రంగన్నగూడెం (చైతన్యరథం): భారతీయ సంస్కృతిలో భాగమైన సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు అన్నారు. బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదాయ సంక్రాంతి సంబరాలలో భాగంగా మంగళవారం ఉదయం శివశక్తి ఆధ్యాత్మిక చైతన్య వేదిక మరియు గ్రామపంచాయతీ సర్పంచ్ కసుకుర్తి రంగామణి సంయుక్త ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. తొలి మూడు స్థానాలలో ఎన్.బాల భవాని, కొలుసు అరవింద మరియు కాట్రు అశ్విని నిలవగా మిగిలిన వారందరికీ కన్సలేషన్ బహుమతులను ఇచ్చారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న తరుణంలో సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేయాలని, సంక్రాంతి పండుగకు తెలుగువారితో ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేశారు.

# నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్న కూటమి ప్రభుత్వం

◆లో వోల్టేజీ అధికమించేందుకు 100 కె.వి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

◆9సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై భారం మోపిన ఘనుడు జగన్: చీఫ్ విప్ జీవి



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు కూటమి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్తును అందిస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు తెలిపారు. వినుకొండ పట్టణంలోని 20వ వార్డ్ మార్కాపురం రోడ్డు ఆశా థియేటర్ వద్ద, తిమ్మాయపాలెం రోడ్డు కభరస్థాన్ల వ ద్ద 100 కెవి ట్రాన్స్ఫార్మర్లను విద్యుత్ శాఖ ఏర్పాటు చేయగా చీఫ్ విప్ జీవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్థానిక ఆశా థియేటర్ పక్క వీధిలో అచ్యుత కొండల అనే వ్యక్తి ట్రాన్స్ఫార్మర్ సమస్య ఉందని మంత్రి నారా లోకేష్ బాబుకు ఎక్స్ వేదిక సమస్య తీసుకువెళ్లారు. ప్రజా సమస్యల పరిష్కార దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తున్న మా యువనేత మంత్రి నారా లోకేష్ స్పందించి సమస్యను పరిష్కరించవలసిందిగా తమకు సిఫార్సు చేయడం జరిగింది అన్నారు. వెంటనే తాను సందర్శించి, ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడి అధికారులను పిలిపించి ప్రమాద భరితంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మార్పించి లో వోల్టేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారం పట్ల కూటమి ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తుంది అనడానికి మంత్రి లోకేష్ బాబు స్పందిస్తున్న తీరు అందుకు నిదర్శనం అన్నారు. విద్యుత్తు చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచకుండా, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దుచేసి రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు లేకుండా ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విద్యుత్తు రంగాన్ని సర్వ నాశనం చేశారని విమర్శించారు. 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై అధిక భారాన్ని మోపి దుర్మార్గమైన పాలన సాగించారన్నారు. నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసేందుకు 18 నెలల పాలనలో నియోజకవర్గానికి 11.86 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. టిట్కో గృహాల వద్ద 2.85 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, పట్టణంలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారానికి ఎన్ఎస్పి స్థలంలో మరో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 1.20 కోట్లతో 2వేల విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేశారని, 1683 వ్యవసాయ కనెక్షన్ ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విద్యుత్ సంస్కరణలు తెచ్చిందని చీఫ్ విప్ జీవి వివరించారు. "సూర్య ఘరు సోలార్ ప్యానల్ ప్రతి ఇంటిపై ఏర్పాటు చేసుకొని విద్యుత్‌ని ఆదా చేసుకోవాలని కోరారు. సోలార్ విద్యుత్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంచి రాయితీలు కల్పించిందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, మునిసిపల్, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమలో ఎమ్మెల్యే గళ్ళా మహిళా గ్రీవెన్స్



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో "మహిళా గ్రీవెన్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మహిళలు తమ వ్యక్తిగత, కుటుంబ, ఆర్థిక, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... "మంగళవారం అంటే గుంటూరు పశ్చిమ టీడీపీ కార్యాలయం మహిళలతో కళకళలాడుతుంది. మహిళా గ్రీవెన్స్‌ను పూర్తిగా ఓపెన్ వేదికగా నిర్వహిస్తూ, మహిళలు నేరుగా వచ్చి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పిస్తున్నాం. వచ్చిన ప్రతి సమస్యపై సానుకూల దృక్పథంతో స్పందిస్తూ, సాధ్యమైన పరిష్కారాలు, అవసరమైన వర్క్స్, ఫాలోఅప్స్‌ను చేపడుతున్నాం. మహిళలకు ఒక ఊరట కలిగించడమే కాదు, సమస్యలు పరిష్కరించి వారికి ఆనందం ఇవ్వడమే మా లక్ష్యం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలో మహిళలు సమస్య రహితంగా, ఆర్థికంగా బలంగా, గౌరవంగా, స్వావలంబనతో ముందుకు సాగాలి అనే సత్సంకల్పంతో ఈ మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించామని, మహిళలు అందరూ ఈ గ్రీవెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.

# సంతోషాల సంగమం.. సంక్రాంతి సంబరం

●గుంటూరు తూర్పులో సంక్రాంతి సంబరాలు... మేయరుతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రథమంగా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే,, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని కాకుమానువారి తోట నారావారి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చమన గుంటూరు –మన సంక్రాంతిచ కార్యక్రమాన్ని మంగళవారం మేయర్ కోవెలమూడి నానితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎవరూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని తెలిపారు. ఈ నియోజకవర్గ ప్రజల ముంగిటకు సంక్రాంతి పండుగను తీసుకొచ్చేందుకు తొలిసారిగా నగరపాలక సంస్థ సహకారంతో సంక్రాంతి సంబరాలు చేపట్టామని వెల్లడించారు. ప్రజల మధ్య ఐక్యతకు ఇలాంటి పండుగలు దోహదం చేస్తాయని చెప్పారు. ప్రజలు సంక్రాంతి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమైక్యత భావం పెరుగుతుందని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ కొంచెం సేపు గిల్లి కర్ర ఆడి స్థానిక ప్రజలను ఉత్సాహపరిచారు.



ఆకట్టుకున్న క్రీడలు.. అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

గుంటూరు తూర్పు నియోజకవర్గంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలు ఆకట్టుకున్నాయి. ముగ్గుల పోటీలు తొక్కుడు బిళ్ళ, ఏడు పెంకులాట,గిల్లికర్ర, గాలిపటాలు పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన కోలాటం, జానపద నృత్యాలు, చెక్కభజన, యోగాసనా విన్యాసాలు అలరించాయి. కార్యక్రమంలో ఏపీఐఐసీ చైర్మన్ దేగల ప్రభాకర్, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టాబత్తుని చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక సంక్రాంతి సంబరాలు

- టెక్నాలజీ యుగంలో వున్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువ కూడదు
- మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుంది
- కోవూరు ప్రజానీకం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలి
- విడవలూరులో సామూహిక సంక్రాంతి సంబరాల సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (చైతన్యరథం): తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి సంబరాలకు వేదికగా నిలిచింది విడవలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన తెలుగుదేశం కుటుంబ సభ్యులు నిర్వహించిన సామూహిక సంక్రాంతి సంబరాలలో పల్లె సంస్కృతి, సాంప్రదాయాలు ప్రాణం పోసుకున్నాయి. సంక్రాంతి విశిష్టతను చాటి చెబుతూ గొబ్బెమ్మలు, రంగవల్లులు, గంగిరెద్దల విన్యాసాలు, హరిదాసుల ఆధ్యాత్మిక కీర్తనలు, గాలి పటాలు ఎగరేస్తూ పిల్లల కేరింతలు పల్లె పడుచుల కోలాటం, భోగి మంటలు, పిండి వంటల ఘుమ ఘుమలతో తెలుగు సంస్కృతిని కళ్లకు కట్టినట్టు ప్రదర్శిస్తూ వైభవంగా నిర్వహించిన సంక్రాంతి వేడుకలు చూపరుల హృదయాలు పులకించేలా జరిగాయి. సంబరాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం జరిగిన గోపూజ కార్యక్రమంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని కోరుకుంటూ గోమాతకు ప్రత్యేక హారతులు ఇచ్చారు.

**ప్రతిభ చాటుకున్న మహిళలకు బహుమతులు అందజేత**

సంప్రదాయ పద్ధతిలో రోలులో పిండి దంచడం, కొత్త కుండల్లో పొంగలి పొంగించడం చూస్తుంటే తెలుగుసంస్కృతి కళ్లముందు కదలాడింది. అరిసెలు, పిండి వంటల తయారీలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లకు అనుగుణంగా కోలాటం గ్రూప్‌తో కలిసి గ్రామస్థులు వేసిన అడుగులు అందరినీ ఆకట్టుకున్నాయి. హరిదాసులకు, గంగిరెద్ల వారికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ధన, ధాన్యం, వస్త్రాలు కానుకగా అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు ఎగరవేస్తూ యువత కేరింతలు కొట్టగా, తగ్ ఆఫ్ వార్ పోటీలు ఉత్కంఠను రేకెత్తించాయి. ముగ్గుల పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్న మహిళలకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బహుమతులను పంపిణీ చేశారు. గ్రామీణ వాతావరణంలో అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ సంక్రాంతి సంబరాలలో హైదరాబాద్ నుంచి వచ్చి కుటుంబ సమేతంగా పాల్గొన్న యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుంది**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గం మరియు రాష్ట ప్రజానీకానికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేసారు. కోవూరు ప్రజానీకం ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, పాడిపంటల సిరిసంపదలతో తులతూగాలని ఆమె ఆకాంక్షించారు. టెక్నాలజీ యుగంలో వున్నా మన సంస్కృతి సాంప్రదాయాలు మరువ కూడదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. మన పండుగల యొక్క విశిష్టత భావి తరాలకు చేరవేసే బాధ్యత మనపై వుందన్నారు.

# సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): కూటమి పాలనలో రహదారులకు మహర్ధశ పట్టిందని, వైసీపీ ఐదేళ్ల పాలనలో కనీసం రోడ్డుపై తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పుల్లలచెరువు మండలం, పిడికిటివానిపల్లి గ్రామంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా రూ.20 లక్షలతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైసీపీ పాలనలో రోడ్ల నిర్వహణను గాలికొదిలేశారని, ఫలితంగా గజానికో గొయ్యి.. అడుగుకో గుంతలా మారిపోయిందని దీంతో ప్రయాణీకులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా గుంతలను పూడ్చడమే కాకుండా పెద్దఎత్తున రహదారులను నిర్మిస్తుందన్నారు. రోడ్ల అభివృద్ధిపై వైసీపీ నాయకులు మాట్లాడే హక్కు లేదని నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని గూడూరి ఎరిక్షన్‌బాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు మండల అధ్యక్షులు పొట్లా గోవిందు, మాజీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, సీనియర్ నాయకులు కాకర్ల కోటయ్య, శనగ నారాయణ రెడ్డి, బోగోలు సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మినీ గోకులం షెడ్డు ప్రారంభించిన గొట్టి లక్ష్మీ



దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామంలో మంగళవారం మినీ గోకులం షెడ్డును మండలంలోని అధికారులతో కలిసి దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పాడి రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం ప్రోత్సాహంతో పాడి పంటల ద్వారా పల్లె సీమలకు పూర్వవైభవం తీసుకురావడం జరుగుతుందన్నారు. 90 శాతం సబ్సిడీతో గోకులమిత్ర పథకం ద్వారా పాడి రైతులు మరింత లబ్ది పొందాలని కోరుకుంటున్నామని అన్నారు. గతంలో విస్మరించిన ఈ పథకాన్ని పునరుద్ధరించడం చాలా సంతోషంగా ఉందని, పాడి రైతుల సంక్షేమం మన కూటమి ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమన్నారు. పాడి, పంట బాగుంటేనే రాష్ట్రం బాగుటుందని, రైతులకు మేలే చేసే విధంగా కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను అందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, మండల మాజీ ఎంపీపీ మందలపు వెంకట్రామయ్య, శంకరాపురం గ్రామ సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ రాఘవ రెడ్డి, యూనిట్ అండ్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రూ.900 కోట్లు దోచుకునేందుకే రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు

- దోపిడీ పూర్తికాగానే ఎన్జీటీ పేరుతో చేతులెత్తేసిన జగన్ రెడ్డి
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం) : రాయలసీమ లిఫ్ట్ పేరుతో చంద్రబాబునాయుడు ప్రభుత్వానికి నష్టం చేసే కుట్రకు వైసీపీ, జగన్‌రెడ్డి తెరలేపారని, ఆ ప్రయత్నాలన్నీ బెడిసికొట్టి వారికే రివర్స్ అయ్యి అసలు నిజాలు బయటకు వచ్చాయి అని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2020 ఆగస్టులోనే రాయలసీమ ఎత్తిపోతల చేపట్టవద్దని కేంద్ర జలశక్తి మంత్రి ఏపీని ఆదేశించారని, సీడబ్ల్యూసీ అప్రైజల్, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుండా పనులు చేయవద్దని 2020 జూలై 30న కేఆర్ఎంబీ సూచించిందని, రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ పనులను నిలిపివేయాలని 2020 అక్టోబర్ 29న ఎన్జీటీ ఆదేశించిందన్నారు. ఆ సమయంలో ఏపీ ముఖ్యమంత్రి ఎవరు? జగన్మోహన్ రెడ్డి కాదా? అని సోమిరెడ్డి ప్రశ్నించారు. మంగళవారం ఈ మేరకు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కూటమి నాయకులతో కలిసి నీటి ప్రాజెక్టులను పరిశీలించారు. అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ... "తెలంగాణ ఫిర్యాదుతో పనులు మొదలు పెట్టవద్దని 2021 జూన్ 25న కేఆర్ఎంబీ మరోసారి పేర్కొంది. పర్యావరణ క్లియరెన్స్ లేకుండా పనులు చేయడంపై వివరణ ఇవ్వాలని 2024 ఏప్రిల్ 24న ఏపీకి ఎన్జీటీ సూచించింది. దానిపై ఎన్జీటీ ఏపీకి రూ.100 కోట్లు ఫెనాల్టీ విధించింది. వైసీపీ ప్రభుత్వం రూ.25 కోట్లు ఫైన్ చెల్లించింది. అన్నింటికి రివర్స్ టెండరింగ్ అని హోరెత్తించిన జగన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పనులను మాత్రం ఎక్సెస్ ధరలకు పెద్దిరెడ్డికి చెందిన పీఎల్ఆర్ కంపెనీకి అప్పగించారు. మట్టిపనుల పేరుతో రూ.900 కోట్లు వరకు సొమ్ము చేసుకున్నారు..ఆ తర్వాత ఎన్జీటీ ఆదేశాల పేరుతో చేతులెత్తేశారు. ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడిన వైసీపీ నేతలు వచ్చి చంద్రబాబునాయుడిని రాయలసీమ ద్రోహి అంటారా. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ముచ్చుమర్రి ప్రాజెక్టును కొనసాగించివుంటే ఈ పరిస్థితే వచ్చుండేది కాదు. చంద్రబాబునాయుడికి పేరొస్తుందనే కక్షతో ముచ్చుమర్రి ప్రాజెక్టును జగన్‌రెడ్డి మూలన పెట్టేశారు. పట్టిసీమతో గోదావరి – కృష్ణా నదులను చంద్రబాబునాయుడు అనుసంధానం చేసి రాయలసీమకు కూడా నీటిని అందిస్తున్నారు. మొదట నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మహానుభావుడు నందమూరి తారాక రామారావు. తెలుగు గంగ ప్రాజెక్టుతో కృష్ణా – పెన్నా నదులను అనుసంధానం చేసిన గొప్ప వ్యక్తి ఆయన... ఇందిరాగాంధీ సమక్షంలో ఎన్టీఆర్, ఎంజీఆర్ సంతకాలు చేసి ప్రాజెక్టు చేపట్టారు. కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ తలా ఐదు టీఎంసీల చొప్పున మద్రాసు ప్రజలకు నీళ్లు అందించేలా ఒప్పందం జరిగింది. దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎంతో అనుభవం కలిగిన ఇంజనీర్ శివరామకృష్ణయ్య సమష్టిగా కృషి చేసి మద్రాసుకు తాగునీరు, రాయలసీమకు సాగు, తాగునీరు అందించేలా రూపకల్పన చేశారు. 146 టీఎంసీల నిల్వ సామర్థ్యం కలిగిన సోమశిల, కండలేరు జలాశయాలు ఒక చరిత్ర. ఉమ్మడి ఏపీలోనే కాదు, బహుశా దేశంలోనే ఈ స్థాయిలో నీటినిల్వ కెపాసిటీ కలిగిన జలాశయాలు కలిగిన ఏకైక జిల్లా నెల్లూరు ఆసియాలోనే అతిపెద్ద మట్టికట్ట కలిగిన డ్యాంగా మన కండలేరు ప్రఖ్యాతిగాంచింది. ఈ రెండు జలాశయాలను సృష్టించిన గొప్పవ్యక్తి ఎన్టీఆర్... వాటిని అభివృద్ధి చేస్తున్నది చంద్రబాబునాయుడు... సోమశిల, కండలేరు జలాశయాల పేరు ఎత్తే అర్హతే వైసీపీ నేతలకు లేదు. జలాశయాల గురించి మాట్లాడే అర్హతే వైసీపీ నేతలకు లేదు.. నోర్లు అదుపులో పెట్టుకోవాలి." అని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, టీడీపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర యాదవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి



కందుకూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతోపాటు ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా కందుకూరు నియోజక వర్గానికి అధికంగా నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. 55 మంది పేదలకు 59.05 లక్షల రూపాయల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, స్థానిక టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు కందుకూరు నియోజకవర్గంలో 975 మందికి 7.8 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని చెప్పారు.

## స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదు

- సొంత నాయకులకు కూడా ఆ పార్టీపై విశ్వాసం లేదన్న పరిటాల సునీత
- వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు నాయకులు, కార్యకర్తలు



రాప్తాడు (చైతన్యరథం): వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత వైసీపీ ఊసే ఉండదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు 17కుటుంబాల వారు వెంకటాపురంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తీరు నచ్చక టీడీపీలో చేరామని వారు తెలిపారు. ఎమ్మెల్యే సునీత ఆధ్వర్యంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఓవైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమాన్ని అందిస్తోందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. వైసీపీ మోసపూరిత విధానాలతో ప్రజలే కాకుండా ఆ పార్టీ నేతలు కూడా విసిగిపోయారన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీ ఒక్క స్థానంలో కూడా గెలిచే పరిస్థితి ఉండదన్నారు. ప్రజలంతా కూటమి పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే బీసీల అభ్యున్నతి



నంద్యాల (చైతన్యరథం): కూటమి ప్రభుత్వంతోనే ఏపీలో బీసీల అభ్యున్నతి జరుగుతుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, డీసీఎంఎస్ ఛైర్మన్ వై.నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్లో కలెక్టర్ రాజకుమారిని కలిసి బీసీ కార్యాలయానికి స్థలాన్ని కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్.. కార్యాలయం ఏర్పాటుకు స్థలాన్ని ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పృథ్వీరాజ్ యాదవ్, గోవిందు నాయుడు, విజయ గౌరీ యాదవ్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిపై జగన్ వ్యాఖ్యలు అర్థరహితం

- ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



పొన్నూరు (చైతన్యరథం): రాజధాని గురించి మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదని, ముఖ్యంగా రాజధాని అమరావతిపై జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మండిపడ్డారు. మంగళవారం గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామంలో రూ.86.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లతో పాటుగా... ఎస్టీ కాలనీకి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఊరు చెరువు వద్ద రూ.20 లక్షలతో నిర్మించిన వాకింగ్ ట్రాకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉన్న గ్రామాల్లో గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పక్కన పెట్టింది. వైసీపీ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం పట్టాలెక్కించింది. ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు అందజేయడం ద్వారా వారికి కొత్త సంవత్సరం వెలుగులు పంచామని అన్నారు. రాజధాని విషయంలో మాజీ సీఎం జగన్‌కు కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, నదీ తీరాల్లోనే నాగరికత అభివృద్ధి చెందిందనే విషయం జగన్‌కు తెలియకపోవడం బాధాకరమన్నారు. మూడు రాజధానుల పేరిట జగన్ ఆడిన మూడు ముక్కలాటను రాష్ట్ర ప్రజలు చూశారని కాబట్టే ప్రతిపక్షమే లేకుండా 11 సీట్లకు పరిమితం చేశారని అన్నారు. అమరావతికి అనుకూలంగా జనం ఎన్నికల్లో ఓటేశారు. అయితే, రాజధాని విషయంలో జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి చెబుతున్న మాటలు గందరగోళం సృష్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నేర నియంత్రణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకం

- జిల్లా పోలీస్ శాఖకు 5 బొలెరో వాహనాలు బహుకరించిన రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు
- కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల



నెల్లూరు (చైతన్యరథం): నేర నియంత్రణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, శాంతి భద్రతల విషయంలో అధికారులు రాజీ పడాల్సిన అవసరం లేదని, తప్పుడు పనులు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలపెట్టొద్దని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు వ్యాఖ్యానించారు. మంగళవారం జిల్లా పోలీస్ శాఖకు తన సొంతనిధులు రూ.55 లక్షలు వెచ్చించి ఐదు నూతన బొలెరో వాహనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వాహనాలను ప్రారంభించిన అనంతరం వాహనాల తాళాలను ఎస్పీకి ఎంపీ బీద మస్తాన్‌రావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ వాహనాలను కావలి నియోజక వర్గంలోని అల్లూరు, దగదర్తి, బిట్రగుంట, కావలి రూరల్ పోలీస్ స్టేషన్ మరియు కావలి రూరల్ సర్కిల్ ఆఫీసులకు కేటాయించడం జరిగిందని, పోలీసు శాఖ శాంతిభద్రతలను విజయవంతంగా పరిరక్షిస్తోందని, నేరాల నియంత్రణలో వారి సేవలు అభినందనీయమని మస్తాన్‌రావు అన్నారు. సమర్థవంతంగా విధులు నిర్వర్తించేందుకు మంచి వాహనాలు అవసరం అని, పోలీసు శాఖకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని మస్తాన్ రావు తెలిపారు. జిల్లా పోలీసుయంత్రాంగం చేస్తున్న సేవలను గుర్తించి సహకారం అందించినందుకు ఎంపీ బీద మస్తాన్ రావుకి జిల్లా ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. “ ఎంపీ ప్రోత్సాహంతో జిల్లా ప్రజలకు మరింత వేగంగా, ఉత్సాహంగా సేవలందిస్తాం. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన సహాయ, సహకారాలు అందించాలని ఆకాంక్షిస్తున్నాం.” అని జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, అడిషనల్ ఎస్పీ సౌజన్య, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విపిఆర్ అమృత ధారతో గ్రామీణ ప్రాంతాల తీరుతున్న దాహార్తి

- అనంతసాగరం మండలం ఎగువపల్లిలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ప్రారంభం
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చొరవతో అనేక గ్రామాల్లో ప్రజల దాహార్తి తీరుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతసాగరం మండలం ఎగువపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న నేతలకు గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. స్థానికంగా 25 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి **ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ...** ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో 6 వాటర్ ప్లాంట్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. 2017 నుంచి ఇప్పటి వరకు పెట్టిన అన్ని ప్లాంట్ల ను నిర్వహిస్తున్నామని వివరించారు. పండుగ పూట ఇళ్లకు వచ్చిన అందరికి ఈ ప్లాంట్స్ ఉపయోగపడతాయని చెప్పారు. సీఎం చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారని అన్నారు. ప్రతి చోటా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. ఆత్మకూరులో 27 వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశామన్నారు. కూటమి ప్రభుత్వం ఇలాగే కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు.

**మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి మాట్లాడుతూ..** ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఈరోజు గ్రామాల్లో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈరోజు ఆత్మకూరు నియోజకవర్గంలో ఈ ఒక్కరోజే ఆరు ప్లాంట్లను ప్రారంభించబోతున్నామన్నారు. ప్రజల తరపున ఎంపీకి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి విరివిగా నిధులు మంజూరు చేస్తోందని, పల్లె పండుగ ద్వారా 318 కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 567 సీసీ రోడ్లకు 36.12 కోట్లకు నిధులు వెచ్చించామన్నారు. గోకులాల నిర్మాణాలు చేస్తున్నామన్నారు. అనంతసాగరం మండలంలో 79 సిసి రోడ్లకు 5.47 కోట్లు ఖర్చు చేశామన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మెట్టుకూరి కృష్ణారెడ్డి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు సునితమ్మ తదితులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్, ఎస్పీలను కలిసిన పరిటాల శ్రీరామ్

- అనంతపురం జిల్లా జేసీ బదిలీ నేపథ్యంలో శ్రీరామ్ భేటి
- శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీతో మర్యాదపూర్వక భేటి
- పలు అంశాల గురించి చర్చించిన పరిటాల శ్రీరామ్
- విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్‌కి ఘనంగా సత్కారం



అనంతపురం (చైతన్యరథం): జిల్లా జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లతో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. మంగళవారం అనంతపురంలో క్యాంప్ కార్యాలయానికి వచ్చి జేసీని ఆయన ఛాంబర్ లో కలిశారు. తాజాగా ఆయన శ్రీ అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో శ్రీరామ్ కలిశారు. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన రోజు నుంచి రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల అభివృద్ధికి సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను పుట్టపర్తిలోని ఎస్పీలో కార్యాలయంలో కలిశారు. ధర్మవరం నియోజవర్గంలోని పలు అంశాల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని శ్రీరామ్ అన్నారు. శ్రీసత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ సంపత్ కుమార్‌ను కూడా పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయన సీజీఎంగా పదోన్నతి పొందగా.. పుట్టపర్తిలోని సాయి ఆరామంలో ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ నేపథ్యంలో సంపత్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. జిల్లాలో విశేషమైన సేవలందించారని.. ఇందుకు ప్రజల తరుపున శ్రీరామ్ కృతజ్ఞతలు చెప్పారు. జేసీ, ఎస్పీ, ఎస్ఈలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు కూడా తెలిపారు.

# భూతల దాడులకు కూడా సిద్ధం..

## పాక్‌కు ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక



న్యూఢిల్లీ: పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలు లక్ష్యంగా గత ఏడాది చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్ణ కొనసాగుతోందని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా సమర్థ వంతంగా తిప్పికొడతామని హెచ్చరించారు. 2026లో తొలిసారి ద్వివేది మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పాకిస్థాన్ ఎలాంటి పొరపాట్లు చేసిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండియన్ ఆర్మీ మోహరించిన బలగాలు భూతల దాడులు చేసేందుకు కూడా సన్నద్ధంగా ఉన్నాయని చెప్పారు. జమ్మూకశ్మీ ర్‌లోని నౌషెరా-రాజౌరి సెక్టార్‌లో తాజాగా పాకిస్థాన్ వైపు నుంచి వచ్చిన డ్రోన్‌ల సంచారాన్ని గుర్తించడంపై మాట్లాడుతూ, ఈ అంశం మంగళవారం పాకిస్థాన్‌తో డీజీఎంఓ స్థాయిలో ప్రస్తావనకు వచ్చిందని, పాక్‌ను కంట్రోల్‌లో ఉండాల్సిందిగా చెప్పామని అన్నారు. ఎలాంటి పరిస్థితులైనా సమర్థవంతంగా ఎదుర్కొనేం దుకు క్షిపణి, రాకెట్ ఫోర్స్‌ను ఇండియన్ ఆర్మీ సిద్ధం చేస్తోంద న్నారు. జమ్మూకశ్మీర్‌లో జనవరి 10న సుమారు ఆరు డ్రోన్‌లు, జనవరి 11,12 తేదీల్లో రెండు నుంచి మూడు డ్రోన్‌లు కనిపించాయని చెప్పారు. అవి చాలా చిన్న డ్రోన్‌లని, లైట్లు వెలుగుతూ తక్కువ ఎత్తులో ఎగురుతున్నాయని, డిఫెన్సివ్ డ్రోన్‌లు కావచ్చని అన్నారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగా ఉన్నా ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయని, ఈశాన్య రాష్ట్రాల సరిహద్దుల్లోనూ పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఇదే సమయంలో జమ్మూకశ్మీర్‌లో 2025లో మొత్తం 31 మంది ఉగ్రవాదులను హతమార్చామని, వారిలో 65 శాతం మంది పాకిస్థాన్ సంతతి వారేనని తెలిపారు. వీరిలో ఆపరేషన్ మహాదేవ్ సమయంలో పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన ముగ్గురు నిందితులు కూడా ఉన్నారని తెలిపారు. ఉగ్రవాద శ్రేణుల్లోకి కొత్తగా నియామకాలు దాదాపు లేవన్నారు. 2025లో కేవలం రెండే కేసులు ఉన్నాయని చెప్పారు. 'ఎనిమిది ఉగ్రవాద శిబిరాలు ఇప్పటికీ చురుకుగా ఉన్నాయి. వీటిలో రెండు అంతర్జాతీయ సరిహద్దుకు ఎదురుగా, ఆరు నియంత్రణ రేఖ వెంబడి ఉన్నాయి. ఎలాంటి కదలికలు కానీ శిక్షణా కార్యకలాపాలు కానీ ఉన్నట్టు గుర్తించినట్లయితే అవసరమైన ఏ చర్యనైనా తీసుకుంటాం' అని ద్వివేది చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో 88 గంటల పాటు సైన్యం అత్యంత సమర్థవంతంగా పనిచేసిందన్నారు. కవ్వింపు చర్యలకు దిగితే కచ్చితంగా పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని పాక్‌ను హెచ్చరించారు.

# 18 ఏళ్ల తర్వాత చెన్నైలో డబుల్ డెక్కర్ బస్సులు




చెన్నై: నగరంలో మళ్ళీ డబుల్ డెక్కర్ బస్‌సేవలు ప్రారంభ మయ్యాయి. అమెరికాలో నివసిస్తున్న ప్రవాస తమిళులు, ప్రము ఖులు సమకూర్చిన నిధులతో తొలి విడతగా ఏసీతో కూడిన విద్యుత్‌తో నడిచే ఎరుపు రంగు డబుల్ డెక్కర్ బస్‌ను సోమవారం ఉదయం నందంబాక్కం ట్రేడ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి స్టాలిన్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అమెరికాలోని ప్రవాస తమిళ ప్రముఖులు సమకూర్చిన నిధులు రూ.1.89 కోట్లతో ఏసీ సదు పాయంతో కూడిన ఎరుపు రంగు డబుల్ డెక్కర్ ఈవీ బస్సును అశోక్ లైలాండ్ సంస్థ నుంచి రాష్ట్ర పర్యాటక శాఖ కొనుగోలు చేసింది.

ఈ బస్సుకు ఇరువైపు లా తంజావూరు బృహదీశ్వరా లయం, లైట్‌హౌస్, రిప్పన్ భవనం, జల్లికట్టు చిత్రాలున్నాయి. 'తమిళ్ వాళ్‌గ' (తమిళం వర్ధిల్లాలి) అనే అక్షరాలు అందంగా ముద్రించారు. ఈ డబుల్ డెక్కర్ ఈవీ బస్సును రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (టీటీడీసీ) ప్రధాన కార్యాలయం, ఎల్‌ఐసీ, స్పెన్సర్ ప్లాజా, పల్లవన్ రోడ్డు, రాజా అన్నామలై మండ్రం, సెక్రటేరియట్, రిజర్వు బ్యాంక్, హార్బర్, నేపియర్ బ్రిడ్జి, అన్నా సమాధి ప్రాంతం, లైట్ హైస్, పట్టినంబాక్కం బీచ్, శాంథోమ్ చర్చి, డీజీపీ కార్యాలయం, క్వీన్ మేరీస్ కళాశాల, వివేకానందర్ ఇల్లమ్, రాజధాని కళాశాల, మద్రాసు వర్శిటీ, దూరదర్శన్ కేంద్రం, రాజా మండపం, ఓమందూరార్ ఆస్పత్రి వీక్షించేలా టీటీడీసీ ప్రధాన కార్యాలయం వరకు నడుపనున్నారు.

# ప్రతి కుక్క కాటుకు జరిమానా

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేం దుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమా నాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటుకు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. కుక్క కరిచిన ప్రభావం బాధి త వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. "ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా? వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలి" అని న్యాయస్థానం (రాజ శీఅ శ్‌త్ఖుఎ ఐశీశ్రీ-ాఖుఎెం) స్పష్టం చేసింది.






హర్యానాలోని కురుక్షేత్ర గీతా జయంతి మైదానంలో పశు ప్రదర్శనలో ఓ అశ్వం ప్రత్యేక ఆకర్షణగా మారింది. కాకా అనే ఈ అశ్వాన్ని పంజాబ్‌లోని లూథియానా నుంచి పశు మేళాకు తీసుకొచ్చారు. నాలుగేళ్ల వయసున్న దీని విలువ రూ.5 కోట్లు. ఇప్పటివరకు కురుక్షేత్ర ప్రదర్శన సహా 21 పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించింది.




# ఇకపై 10 నిమిషాల డెలివరీ బంద్

- కేంద్రం సంచలన నిర్ణయం
- గిగ్ వర్కర్లకు గుడ్ న్యూస్

ఢిల్లీ: ఇంతకాలం బ్లింకిట్, జెప్టో ఇతర క్విక్ కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు కేవలం పది నిమిషాల్లోనే డెలివరీ సదుపాయాన్ని అందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై గిగ్ వర్కర్స్ (డెలివరీ ఏజెంట్స్) తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాహనాల రిపేర్, ట్రాఫిక్ వల్ల తమకు ఇబ్బందులు కలుగుతున్నాయని అంటున్నారు. ఈ అంశంపై ఇటీవల కేంద్రం కూడా స్పందించింది. 10 నిమిషాల డెలివరీ ఫీచర్ విషయంలో ఆలోచించాల్సిందిగా సూచించింది. తాజాగా గిగ్ వర్కర్లకు కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీ య.. బ్లింకిట్, జెప్టో, స్విగ్గీ సహా ఇతర క్విక్ కామర్స్ ప్రతినిధులతో సమావేశమై డెలివరీ భాగస్వాముల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కేంద్రం సూచన మేరకు బ్లింకిట్ వంటి ఈ-కామర్స్ ఫాట్‌ఫామ్‌లు 10 నిమిషాల డెలివరీ క్లెయిమ్‌లను తొలగించాలని కోరినట్లు తెలుస్తోంది. అంతేకాదు, ఇతర కంపెనీలు తమ బ్రాండ్ ప్రకటనలు, సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్‌ల నుంచి డెలివరీ సమయ నిబద్ధతలను తొలగిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు సమాచారం. డెలివరీ ఏజెంట్లు ఇటీవల చేస్తున్న ఆందోళన దృష్టి లో ఉంచుకొని కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం వారికి ఊరట కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు.

## అయ్యప్ప భక్తులకు గుడ్‌న్యూస్..

### 15, 16 తేదీల్లో ప్రత్యేక రైళ్లు

అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు హరిహరసుతుని సన్నిధికి వెళ్లే అయ్యప్ప స్వాముల కోసం దక్షిణ మధ్య రైల్వే ఇప్పటికే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కాకినాడ, చర్లపల్లి నుంచి రైళ్ల రాకపోకలను సాగించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఈ నెల 15, 16 తేదీల్లో ఈ రైళ్లు అందుబాటులో ఉండనున్నాయి. ముఖ్యంగా మకర విళక్కు పండుగ నేపథ్యంలో శబరిమలకు స్వాముల తాకిడి ఎక్కువ ఉండే అవకాశం ఉన్నందున రైల్వే శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ ప్రత్యేక రైళ్లు కొల్లం, తిరువనంతపురం సెంట్రల్ నుంచి కాకినాడ, చర్లపల్లికి చేరుకుంటాయి.

## మమతపై ఎఫ్‌ఐఆర్‌కు ఈడీ సిద్ధం



### సుప్రీంకోర్టు అనుమతి కోరుతూ పిటిషన్

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్ సీఎం మమత సహా ఆ రాష్ట్ర డీజీపీ, కోల్‌కతా పోలీసు కమిషనర్‌లపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేందుకు ఈడీ సిద్ధమైంది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు అను మతి కోరుతూ సోమవారం పిటిషన్ దాఖలు చేసింది. రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐ-ప్యాక్' మనీ లాండరింగ్ కేసులో విచారణకు అడ్డుపడుతున్నారని ఈడీ అధికారులు పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధ హోదాల్లో ఉన్న వారు, పోలీసు అధికారులు.. చట్టబద్ధమైన విచారణలో జోక్యం చేసుకున్నారని ఆరోపించారు.

# పోలీస్ కస్టడీలో ప్రముఖ సింగర్ మృతి

**- బంగ్లాదేశ్‌లో అనుమానాస్పద ఘటన**
**- షేక్ హసీనా పార్టీకి చెందిన కీలక నేతల్లో ఒకరు**



బంగ్లాదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. ప్రముఖ సింగర్, మ్యూజిక్ డైరెక్టర్ ప్రొలాయ్ చకి.. పోలీస్ కస్టడీలో అనుమా నాస్పద స్థితిలో కన్నుమూశారు. పోలీసుల నిర్లక్ష్యం కారణంగానే ఆయన చనిపోయినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీకి చెందిన కీలక నేతల్లో ప్రొలాయ్ ఒకరు. హిందూ రాజకీయ నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది. అవామీ లీగ్ పబ్న జిల్లా యూనిట్‌కు కల్చరల్ ఎఫైర్స్ సెక్రటరీగా పని చేశారు. 2024లో చోటు చేసుకున్న బాంబు బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందని ఆరోపిస్తూ పోలీసులు ప్రొలాయ్‌ని అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి ఆయన పోలీస్ కస్టడీలో ఉన్నారు. ప్రొలాయ్ కుటుంబ సభ్యులు చెబుతున్న దాని ప్రకారం.. హై బీపీ, డయాబెటిస్, గుండె జబ్బులతో బాధప డుతున్న ఆయన జైలుకు వెళ్లిన తర్వాత నరకం చూశారు. జైలు అధికారులు ప్రొలాయ్ ఆరోగ్యం గురించి పట్టించుకోలేదు. సరైన వైద్యం కూడా చేయించలేదు. దీంతో సమస్యలు తీవ్రమయ్యాయి. గురువారం ఆయన ఆరోగ్యం బాగా దెబ్బతింది. జైలు అధికారులు పబ్న సదర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రొలాయ్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడకపోవటంతో అక్కడి వైద్యులు శుక్రవారం రాత్రి రాజ్‌షాహీ మెడికల్ కాలేజీకి రెఫర్ చేశారు. రాజ్‌షాహీ మెడికల్ కాలేజీలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో ప్రొలాయ్ చనిపోయారు. ప్రొలాయ్ మరణంపై ఆయన కొడుకు మీడియాతో మాట్లాడుతూ.. 'ఆగస్టు 4వ తేదీన చోటు చేసుకున్న హింసకు సంబంధించి మా నాన్నపై ఎలాంటి కేసు నమోదు కాలేదు. తర్వాత బాంబ్ బ్లాస్ట్ కేసుతో సంబంధం ఉందంటూ అరెస్ట్ చేసి తీసుకెళ్లిపోయారు. మా నాన్నకు చాలా కాలం నుంచి డయాబెటిస్, గుండె జబ్బు ఉంది. జైల్లో ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించింది. ఆ విషయం గురించి పోలీసులు అధికారికంగా మాకు సమాచారం ఇవ్వలేదు. ఆస్పత్రికి తీసుకెళ్లిన తర్వాత వేరే వాళ్లు చెబితే మాకు తెలిసింది. వెంటనే అక్కడికి వెళ్లాము. అక్కడ కూడా ఆయనకు సరైన వైద్యం అందలేదు. దీంతో ప్రాణాలు కోల్పోయారు' అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు.

**ఇరాన్‌లో ఆందోళనలు..**

# వందలు కాదు.. వేల మంది మృతి?

**అంతర్జాతీయ మీడియా సంస్థ కథనాలు**



ఇరాన్లో అక్కడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొనసాగుతున్న ఆందోళనల్లో భారీ సంఖ్యలో మరణాలు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఆరు వందల మందికి పైగా చనిపోయినట్లు అధికారిక సమాచారం రాగా.. ఈ సంఖ్య రెండు వేల వరకు ఉండొచ్చని ఇరాన్ అధికారులు సంకేతాలిచ్చారు. అక్కడ పెరుగుతోన్న హింస చాలా భయపెడుతోందని ఐరాస మానవ హక్కుల సంఘం కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే సమయంలో ఇరాన్కు చెందిన వెబ్సైట్ మాత్రం ఇటీవల ఆందోళనల్లో పది వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సంచలన కథనంలో పేర్కొంది. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనల్లో పౌరులతో పాటు భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయినట్లు ఓ అంతర్జాతీయ మీడియా సంస్థతో ఇరాన్ అధికారులు వెల్లడించారు. ఈ మరణాల వెనక ఉగ్రవాదులు ఉన్నారని ఆరోపించారు. మరోవైపు ఇటీవల ఘర్షణల్లో 12 వేల మంది చనిపోయినట్లు 'ఇరాన్ ఇంటర్నేషనల్' కథనం పేర్కొంది. భద్రతా సంస్థలు, అధ్యక్ష కార్యాలయం, ప్రత్యక్ష సాక్షులు, వైద్యాధికారులు.. తదితర వర్గాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఈ అంచనా వేసినట్లు తెలిపింది. జనవరి 8, 9 తేదీల్లోనే ఈ మరణాలు చోటుచేసుకున్నాయని, ఓ ప్రణాళిక ప్రకారమే ఈ హింసాత్మక ఘటనలు జరిగాయని వెల్లడించింది. ఆధునిక ఇరాన్ చరిత్రలో ఈ తరహా హింస ఎన్నడూ చోటుచేసుకోలేదని పేర్కొంది.

# 35 రోజులు..11 హత్యలు..

- **బంగ్లాదేశ్‌లో హిందువులపై ఆగని మారణకాండ**
- **చిట్టగాంగ్‌లో మరొకరి దారుణ హత్య**

పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో హిందువులపై దారుణాలు ఆగడం లేదు. దీపు చంద్రదాస్ హత్యతో మొదలు పెట్టి ఇప్పటి వరకు ఏకంగా 11 మంది హిందువులు హత్యకు గురయ్యారు. అది కూడా కేవలం 35 రోజుల కాలంలో ఇంత మంది బల య్యారు. హిందువులే టార్గెట్‌గా బంగ్లాదేశ్‌లో హత్యలు జరుగు తున్నాయి. తాజాగా, సమీర్ దాస్ అనే యువకుడిని గుర్తు తెలియని దుండుగులు దాడి చేసి చంపేశారు. ఈ సంఘటన చిట్టగాంగ్‌లోని దగన్‌బుయ్యాలో చోటుచేసుకుంది. 28 ఏళ్ల సమీర్ దాస్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని కొందరు వ్యక్తులు అతడిపై అతి దారుణంగా దాడి చేశారు. విచక్షణారహితంగా కొట్టి చంపేశారు. అనంతరం అతడి ఆటోను తీసుకెళ్లిపోయారు. సమీర్ మరణంపై అతడి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇక ఈ సంఘటనపై దగన్‌బుయ్యా పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ.. 'నాటు తుపాకులతో కాల్చి, కర్రలతో కొట్టి సమీర్‌ను చంపేశారు. ఇది ప్రీ ప్లాన్డ్ మర్డర్‌గా తెలుస్తోంది. మర్డర్ తర్వాత వాళ్లు సమీర్ ఆటోను దొంగిలించుకుపోయారు. సమీర్ కుటుంబసభ్యులు పోలీస్ కేసు పెట్టారు. పోలీసులు దుండగులను గుర్తించి అరెస్ట్ చేసే పనిలో ఉన్నారు' అని తెలిపారు.

**రెండు రోజుల క్రితం..**

గత గురువారం సునమ్‌గంజ్ జిల్లాలోని భంగాడోహౌర్ గ్రామంలో 19 ఏళ్ల జై మహాపాత్రో అనే యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. ఆర్థిక లావాదేవీల అంశాన్ని ఆధారంగా చేసుకుని జై మహాపాత్రోని హత్య చేశారు. అమీరుల్ ఇస్లాం అనే వ్యక్తితోపాటు మరికొంత మంది దాడి చేశారు. ఈ దాడిలో మహా పాత్రో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.



# ట్రంప్ ప్రభుత్వం ఉక్కుపాదం

**ఏడాదిలో లక్ష వీసాలు రద్దు**

డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత విదేశీ వలసదారులపై ఉక్కుపాదం మోపుతు న్నారు. విదేశీ విద్యార్థులకు, ఉద్యోగస్తులకు ఇచ్చే వీసాల విషయంలో ఎన్నో పరిమితులు విధించారు. అలాగే గత ఏడాది కాలంలో ఏకంగా లక్ష వీసాలను అమెరికా రద్దు చేసింది. వీటిల్లో 8 వేల విద్యార్థి వీసాలు, 2,500 ప్రత్యేక వీసాలున్నాయి. భద్రతా బలగాలతో తలపడిన వారి వీసా లను రద్దు చేసినట్టు సోమవారం అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది. వారిని తిప్పి పంపుతున్నట్టు తెలిపింది. అలాగే వీసాల రద్దు విషయంలో అమెరికా నాలుగు ప్రత్యేక కారణాలను కూడా ప్రకటించింది.

వీసా గడువుని మించి అమెరికాలో ఉండ డం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతరులపై దాడులకు దిగడం, దొంగతనాలకు పాల్పడడం వంటి పనులు చేసి దొరికిపోయిన వారి వీసాలను రద్దు చేసినట్టు అమెరికా ప్రకటిం చింది. ఏడాదిలో లక్ష వీసాలను రద్దు చేయడం అమెరికా చరిత్రలో రికార్డ్ అని విదేశాంగ శాఖ అధికారులు తెలిపారు. 2024తో పోలిస్తే ఈ సంఖ్య ఏకంగా 150 శాతం అధికం. అలాగే ప్రస్తుతం అన్ని వీసాలపై సోషల్ మీడియా వెట్టింగ్ కూడా చేస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.




# ట్రంప్ 25 శాతం సుంకాలు..



**-తలొగ్గం..ఎలా ఎదుర్కోవాలో తెలుసు**
**-అమెరికాకు ఇరాన్ అగ్రనేత వార్నింగ్**

ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమత మవుతున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశా లపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరిం చారు. ఆమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయు తొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. అమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. 'శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానేయా లి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం.

శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశా లపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రక టించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.



స్పోర్ట్స్ చైతన్యరథం

# 'బంగ్లా' డిమాండ్‌కు ఐసీసీ నో

- భారత్‌లో ఆ జట్టుకు ముప్పు లేదు
- తేల్చిన భద్రతా నిపుణులు

న్యూఢిల్లీ/ఢాకా: బంగ్లాదేశ్ జట్టు ఆడే మ్యాచ్‌లను భారత్ నుంచి తరలించాలనే బంగ్లా క్రికెట్ బోర్డు (బీసీబీ) డిమాండ్‌ను అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) అంగీకరించే అవకాశాలు లేవు. ఇదే విషయాన్ని ఐసీసీ సూచన ప్రాయంగా వెల్లడించింది. 'అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన భద్రతా నిపుణులతో ఐసీసీ రిస్క్ అంచనా విభాగం సర్వే చేయించింది.

భారత్‌లో బంగ్లా మ్యాచ్‌లకు ముప్పు వాటిల్లే పరిస్థితి లేదని ఆ నిపుణులు తేల్చారు' అని ఐసీసీ సోమవారం ప్రకటించింది. కాగా బంగ్లాదేశ్ జట్టు భద్రతకు భారత్‌లో ముప్పు ఉందని తాము అంగీకరించినట్టు వచ్చిన వార్తలను ఐసీసీ కొట్టి పారేసింది. ఈ మేరకు బీసీబీకి తమ భద్రతా విభాగం ఎలాంటి లేఖ రాయలేదని స్పష్టంజేసింది. భారత్ లో తమ జట్టు భద్రతకు సంబంధించి వ్యక్తం జేసిన ఆందోళనను ఐసీసీ పరిగణనలోకి తీసుకున్నట్టు బంగ్లాదేశ్ ప్రభుత్వ క్రీడా సలహాదారు అజీఫ్ నజ్రుల్ సోమవారం ఉదయం వెల్లడించారు. అయితే ఈ వార్తలు శుద్ధ అబద్ధమని ఐసీసీ పేర్కొంది. బంగ్లా మ్యాచ్‌లపై ఒకటి రెండురోజుల్లో నిర్ణయం ప్రకటి స్తామని ఐసీసీ వర్గాలు వెల్లడించాయి. మరోవైపు.. కోల్‌కతా, ముంబైలో బంగ్లా జట్టు ఆడాల్సిన మ్యాచ్‌లకు ప్రత్యామ్నాయంగా చెన్నై, తిరువనం తపురం వేదికలను ఐసీసీ సూచించినట్టు అంతకు ముందు వార్తలు వచ్చాయి. ఈ వార్తలను బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా తోసి పుచ్చారు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ వచ్చే నెల 7 నుంచి మార్చి 8 వరకు జరగనున్న సంగతి తెలిసిందే. షెడ్యూల్ ప్రకారం వెస్టిండీస్ (ఫిబ్రవరి 7), ఇటలీ (ఫిబ్రవరి 9), ఇంగ్లండ్ (ఫిబ్రవరి 14)లతో కోల్‌కతాలో బంగ్లాదేశ్ తలపడాల్సి ఉంది. అనంతరం ముంబై (ఫిబ్రవరి 17) వేదికగా నేపాల్ జట్టును బంగ్లాదేశ్ ఢీకొనాల్సి ఉంది.

## చెలరేగిన హర్మన్‌ప్రీత్ కౌర్..

# ముంబయి ఘన విజయం



నవీ ముంబయి: మహిళల ప్రీమియర్ లీగ్ 2026(డబ్ల్యూపీఎల్)లో భాగంగా గుజరాత్ జెయింట్స్ జరిగిన మ్యాచ్లో ముంబయి ఇండియన్స్ ఘన విజయం సాధించింది. 193 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి 19.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ముంబయికి ఇది రెండో విజయం. అమన్ జ్యోత్ కౌర్ 40 (26 బంతుల్లో), హర్మన్ ప్రీత్ కౌర్ 71 (43 బంతుల్లో), నికోలా కెరీ 38 (23 బంతుల్లో), మాథ్యూస్ 22 (12 బంతుల్లో), జి.కమలిని 13 (12 బంతుల్లో) రన్స్ చేశారు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్, కష్వీ గౌతమ్, సోఫీ డివైన్ తలో వికెట్ పడగొట్టారు. 16వ ఓవర్లో రేణుకా సింగ్ బౌలింగ్ నికోలా కేరీ 4 ఫోర్లు బాదింది. మరో ఫోర్ లెగ్స్ రూపంలో వచ్చింది. దీంతో ఆ ఒక్క ఓవర్లలే 20 పరుగులు వచ్చాయి. అంతకు ముందు టాస్ ఓడి తొలుత బ్యాటింగ్కు దిగిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది. ఐదో స్థానంలో వచ్చిన జార్జియా వేర్హోమ్ (43 లి; 33 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) టాప్ స్కోరర్‌గా నిలిచింది. కనికా అహూజా (35; 18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), బెత్ మూనీ (33; 26 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), భారతీ పుల్మాలి (36లి; 15 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. ఆష్లీన్ గార్డ్నర్ (20, 11 బంతుల్లో 4 ఫోర్లు) దూకుడుగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. ఆయుషి సోనీ (11) రిటైర్డ్ హర్ట్ గా వెనుదిరిగింది. 9 ఓవర్లకు 96/2తో ఉన్న గుజరాత్.. 17 ఓవర్లకు 143/5తో నిలిచింది. చివర్లో భారతి చెలరేగింది. దీంతో ఆఖరి మూడు ఓవర్లలో ఆ జట్టు 49 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో షబ్నిమ్, హేలీ మాథ్యూస్, నికోలి కేరీ, అమేలియా కెర్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# ఇది మేము ఆశించిన ఆరంభం కాదు..

**- ఓటమిపై యూపీ వారియర్స్ కెప్టెన్ అసహనం**



'ఇది మేం ఆశించిన ఆరంభం కాదు. ఒకటి లేదా రెండు విజయాలతో టోర్నీని ప్రారంభించాలనుకున్నాం. ఆర్సీబీ మాపై పూర్తిగా ఆధిపత్యం చెలాయించింది. ఈ ఓటమి ద్వారా మేం మెరుగుపర్చుకోవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయనే విషయం అర్థమైంది. అయినా ఇక్కడ మంచి విషయం ఏంటంటే.. మ్యాచు లు వెనువెంటనే ఉండటంతో ఈ ఓటమి నుంచి త్వరగానే బయట పడుతాం. బ్యాటింగ్‌లో మేం రాణించలేకపోయాం. ఆర్సీబీతో మేం ఆడింది అస్సలు మా ఆటే కాదు. చాలా ఎక్కువ డాట్ బాల్స్ ఆడాం. అందులో నేనేమీ మినహాయింపు కాదు. ఈ విషయంలో మేం చాలా మెరుగుపడాలి' అని లానింగ్ వెల్లడించింది.

**అవన్నీ వర్కౌట్ కాలేదు..**

వికెట్ కోసం చాలా శ్రమించాం. ఈ టోర్నీలో అత్యుత్తమ బౌల ర్లలో శిఖా పాండే ఒకరు. ఆమె వైవిధ్యంగా బౌలింగ్ చేస్తుంది. కానీ ఈ సారి ఆమె ప్లాన్స్ ఏవీ వర్కౌట్ కాలేదు. కానీ మేం పుంజు కుంటాం. గ్రేస్ హారిస్ క్రీజులో సెట్ అయితే ఆమెను ఆపడం చాలా కష్టం. ఆమె పవర్ హిట్టర్. మంచి క్రికెటింగ్ షాట్స్ ఆడిం ది. ఆమె దూకుడుకు మేం అడ్డుకట్ట వేయలేకపోయామని లానింగ్ చెప్పుకొచ్చింది.

# యూపీపై ఆర్‌సీబీ అలవోక విజయం





నవీ ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జోరు కొనసాగుతోంది. సోమవారం యూపీ వారియర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన ఈ జట్టు 9 వికెట్లతో ఘనవిజయం సాధించిం ది. ముందుగా యూపీ 20 ఓవర్లలో 5 వికెట్లకు 143 పరుగులు చేసింది. దీప్తి శర్మ (35 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 45 నాటౌ ట్), డియాండ్రా డాటిన్ (37 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 40 నాటౌట్) ఆదుకున్నారు. శ్రేయాంక, డి క్లెర్క్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో బెంగళూరు 12.1 ఓవర్లలోనే 145/1 స్కోరు చేసి నెగ్గింది. ఓపెనర్ గ్రేస్ హ్యారిస్ (40 బంతుల్లో 10 ఫోర్లు, 5 సిక్సర్లతో 85) తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగింది. కెప్టెన్ స్మృతి మంధాన (32 బంతుల్లో 9 ఫోర్లతో 47 నాటౌట్) రాణించింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హ్యారిస్ నిలిచింది.

# రిటైర్‌మెంట్ ప్రకటించిన ఆస్ట్రేలియా కెప్టెన్ హీలీ



ఆస్ట్రేలియా మహిళల క్రికెట్‌కు షాక్ తగిలింది. ఆ జట్టు కెప్టెన్ అలీసా హీలీ అనూహ్యంగా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలి కింది. రానున్న టీ20 ప్రపంచ కప్ ముంగిట హీలీ ఈ నిర్ణయం తీసుకోవడంతో అభిమానులతో పాటు క్రికెట్ మాజీలు కూడా ఆశ్చర్యపోతున్నారు. ఫిబ్రవరి-మార్చి 2026లో భారత్‌తో స్వదేశంలో జరిగే సిరీస్ ఆమెకు చివరిదని హీలీ ఓ పాడ్‌కాస్ట్‌లో వెల్లడించింది. 'ఇది చాలారోజులుగా మనసులో ఉన్న నిర్ణయమే. గాయాలు కూడా వెంటాడాయి. నేను నా కెరీర్‌ను టెస్ట్, వన్డే కెప్టెన్‌గా స్వదేశంలో భారత్‌తో ఆడుతూ ముగిస్తున్నందుకు ఆనందంగా ఉంది. ఈ క్యాలెండర్‌లో మాకు ఇది పెద్ద సిరీస్ అని ఆమె అన్నారు. ఫిబ్రవరి 15 నుంచి భారత మహిళల క్రికెట్ జట్టు ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు టీ20, మూడు వన్డేలు, పెర్త్ వేదికగా 1 టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. కాగా ఆస్ట్రేలియాకు 8 సార్లు ప్రపంచకప్‌లు అందించిన ఘనత హీలీది. 2010, 2012, 2014, 2018, 2020, 2023 టీ20 ప్రపంచకప్‌లు, 2018, 2019 వన్డే ప్రపంచకప్‌లలో ఆమె కీలకపాత్ర పోషించింది. స్వదేశంలో భారత్‌తో చివరి పోరుతో ఒక దిగ్గజ క్రికెటర్ తన కెరీర్‌కు ఘన ముగింపు ఇవ్వనుంది.

# హాకీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

**మార్చి 8 నుంచి గచ్చిబౌలిలో టోర్నీ**

హైదరాబాద్: మహిళల హాకీ వరల్డ్‌కప్ క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. వచ్చే మార్చి 8 నుంచి 14వ తేదీ వరకు గచ్చిబౌలిలోని హాకీ స్టేడియంలో ఈ టోర్నీ జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో పోటీల నిర్వహణ గురించి హాకీ ఇండియా (హెచ్ఐ)తో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఎంఓయూ చేసుకుంది. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ప్రభుత్వ క్రీడా సలహాదారులు ఏపీ జితేం దర్‌రెడ్డి, క్రీడాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, శాట్ వీసీ-ఎండీ సోనీ బాలదేవి, అంతర్జాతీయ హాకీ సంఘం అధ్యక్షుడు మహ్మద్ ఇక్రామ్, హెచ్ఐ చీఫ్ దిలీప్ టిర్కే పాల్గొన్నా రు. ఇక భారత్‌తో పాటు ఇంగ్లండ్, స్కాట్లాండ్, దక్షిణ కొరియా, ఇటలీ, ఉరుగ్వే, వేల్స్, ఆస్ట్రియా జట్లు ఈ టోర్నీ బరిలోకి దిగను న్నాయి. ఈ ఈవెంట్‌లో టాప్-3లో నిలిచిన జట్లు నేరుగా వరల్డ్‌కప్‌కు అర్హత సాధిస్తాయి.

చైతన్య రథం
సినిమా
బుధవారం 14 జనవరి 2026 IX



# శ్రీకృష్ణపాండవీయానికి 60 ఏళ్లు

**ఎన్టీఆర్ స్వీయ దర్శకత్వంలో చిత్రం - సంక్రాంతి బరిలో నాడు సూపర్‌హిట్**

తెలుగునాటనే కాదు అవనిలోనే శ్రీకృష్ణభగవానుని పాత్రలో అత్యధిక పర్యాయాలు నటించి మెప్పించిన ఏకైక నటుడు నటరత్న ఎన్టీఆర్. ఆయన స్వీయ దర్శకత్వంలో శ్రీకృష్ణ, దుర్యోధన పాత్రల్లో నటించి తెరకెక్కించిన చిత్రం శ్రీక్రిష్ణ పాండవీయం. శిష్ట రక్షణ, దుష్టశిక్షణ చేసే శ్రీకృష్ణునిగా ఓ వైపు, దురహంకారంతో విర్రవీగే అభిమానధనుడు సుయోధనునిగా మరోవైపు నటించి 'శ్రీక్రిష్ణ పాండవీయం' చిత్రాన్ని రక్తి కట్టించారు. యన్.ఏ.టి. పతాకంపై ఎన్టీఆర్ తమ్ముడు త్రివిక్రమరావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాతోనే ప్రఖ్యాత నటి కె.ఆర్.విజయ తెలుగు తెరకు పరిచయమయ్యారు.

1966 జనవరి 13న ఈ చిత్రం విడుదలై విజయ ఢంకా మోగించింది. ఎన్టీఆర్ దర్శకత్వం వహించి నటించిన తొలి చిత్రం 'సీతారామకళ్యాణం', రెండో సినిమా 'గులేబకావళి కథ'. ఈ రెండు చిత్రాలకు డైరెక్టర్‌గా పేరు వేసుకోని ఎన్టీఆర్, సీనియర్ డైరెక్టర్ పి.పుల్లయ్య సూచనతో దర్శకునిగా టైటిల్ వేసుకున్న మొదటి సినిమా 'శ్రీక్రిష్ణపాండవీయం'. అంతకు ముందు పలు చిత్రాల్లో శ్రీకృష్ణునిగా మెప్పించిన ఎన్టీఆర్ ఇందులో మరోమారు తనదైన బాణీ పలికించారు. అప్పటికే ఎందరో మహానటులు పోషించిన సుయోధన పాత్రలో తన శైలిని విభిన్నంగా ప్రదర్శించి మెప్పించారు యన్టీఆర్. దాంతో 'రారాజు' అంటూ ఓ సినిమాను రూపొందించాలనుకున్న యస్వీఆర్ – ఎన్టీఆర్ అభినయం చూసి ఆ ప్రయత్నం మానుకున్నారు. దీనిని బట్టే దుర్యోధన పాత్రలో రామారావు నటన ఎంతలా రంజింప చేసిందో అర్థం చేసుకోవచ్చు.

### తొమ్మిది కేంద్రాలలో శతదినోత్సవం

శ్రీమద్భాగవత, భారతాలను మిళితం చేసి 'శ్రీక్రిష్ణపాండ వీయం' చిత్ర రచన చేశారు సముద్రాల. టి.వి.రాజు స్వరకల్పన చేసిన ఈ చిత్రానికి సముద్రాల, కొసరాజు, సి.నారాయణరెడ్డి పాటలు పలికించారు. అనువైన చోట పోతన భాగవత పద్యాలను వినియోగించుకున్నారు.

కాంతారావు, శోభన్‌బాబు, ఉదయ్ కుమా ర్, బాలయ్య, రాజనాల, సత్యనారాయణ ముఖ్యపాత్రధారు లు. 'శ్రీక్రిష్ణ పాండవీయం' చిత్రం అనూహ్య విజయం సాధిం చింది. ఆ నాటి సంక్రాంతి చిత్రాల్లో మేటిగా నిలిచింది. 9 కేంద్రాలలో శతదినోత్సవం చూసింది. రిపీట్ రన్స్‌లో వసూళ్ల వర్షాలు కురిపించింది. 1990లలో కొత్త సినిమాలను సైతం వెనక్కి నెట్టి పలు కేంద్రాలలో అర్ధ శతదినోత్సవం, కొన్ని కేంద్రాలలో శత దినోత్స వం జరుపుకుంది 'శ్రీక్రిష్ణపాండవీయం'. 60 ఏళ్లయినా ఈ నాటికీ జనాన్ని పర్వదినాల్లో అలరిస్తూనే ఉందీ చిత్రం. నాడు రాష్ట్ర ప్రభు త్వం నుంచి నంది అవార్డ్ సైతం గెల్చుకుంది. ప్రస్తుతం ఈ చిత్రం యూట్యూబ్‌తో పాటు సన్ నెక్స్ట్, అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలలోనూ అందుబాటులో ఉంది

# 'టాక్సిక్'లో మితిమీరిన రొమాన్స్..

**మహిళా కమిషన్ మండిపాటు**



యశ్ హీరోగా నటిస్తున్న 'టాక్సిక్' చిత్రం టీజర్ ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే! ఇందులో కొన్ని సన్నివేశాలపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అశ్లీల సన్నివేశాలపై కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దీంతో మహిళా కమిషన్ రంగంలోకి దిగింది. ఈ వివాదంపై తగిన చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలంటూ సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. టీజర్‌లో పిల్లల మానసిక ఆరోగ్యాన్ని ప్రభా వితం చేసే అభ్యంతరకరమైన దృశ్యాలు ఉన్నాయని ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉషామోహన్ మహిళా కమిషన్‌కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. టీజర్‌ను తొలగించాలని కోరారు. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న కమిషన్.. సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. సమస్యను పరిశీలించాలని ఆ లేఖలో పేర్కొంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రమిది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. యశ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన క్యారెక్టర్‌ను పరిచయం చేస్తూ ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. అందులో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండడంతో విమర్శలొచ్చాయి. ఆ విమర్శ లపై గీతూ మోహన్‌దాస్ స్పందించారు. 'మహిళా దర్శకురాలు ఇలాంటి సన్నివేశాలు తెరకెక్కించిందంటూ వస్తోన్న విమర్శలు చూసి నేను చిల్ అవుతున్నాను' అని అన్నారు.

# తల్లి.. నాన్నమ్మ పాత్రలు.. ఎవరీ గంగమ్మ



జరీనా వహాబ్.. ఈ పేరు తెలియడం తెలుగు ప్రేక్షకులకు కొంచెం కష్టం. సంక్రాంతి సినిమాలు చూసినవారికి అయితే ఆమెను వెంటనే గుర్తుపడతారు. జరీనా ఎందుకు తెలియదు. మన రాజాసాబ్ నాన్నమ్మ గంగమ్మ కదా అని అనేస్తారు. ఇంకొంతమంది అయితే.. అరే.. ఆవిడ మన శంకర వరప్రసాద్ గారి తల్లి కదా అని చెప్పేస్తారు. అవును ఆమె.. జరీనా వహాబ్. తల్లి, బామ్మ పాత్రలకు టాలీవుడ్ ఫస్ట్ ఛాయిస్‌గా ఆమె నిలిచింది. చూడగానే తల్లి, బామ్మ భావన వచ్చేలా అనిపించే లుక్, ఆ హుందాతనం జరీనాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఈ రెండు సినిమాల్లో ఆమె పాత్ర చాలా కీలకం. బామ్మగా నవ్విం చినా.. తల్లిగా ఏడిపించినా కూడా ఆమె పాత్రలకు మంచి మార్కులు పడ్డాయి. అసలు ఎవరీ జరీనా వహాబ్ అంటే.. అచ్చ తెలుగు నటి. ఆమె స్వస్థలం వైజాగ్. పూణేలో నటన నేర్చుకున్న జరీనా.. సినిమాల మీద ఆసక్తితో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. మొదట చిన్న చిన్న పాత్రలు చేస్తూ కెరీర్‌ని ప్రారంభించింది. ఆ సమయంలోనే స్టార్ హీరో రాజ్‌కపూర్.. ఈమె సినిమాలకు పనికిరాదని అవమానించడంతో పట్టుబట్టి తన నటనకు మెరు గులు దిద్ది హీరోయిన్‌గా మారింది. 1976లో విడుదలైన చిత్ చోర్ జరీనా లైఫ్‌ని మార్చేసింది. ఈ సినిమా హిట్ తరువాత వెనక్కి తిరిగి చూసుకోలేదు జరీనా. హిందీ సినిమాలలోనే కాక మళయాల, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో కూడా నటించింది.

### తెలుగులో సినీ ప్రయాణం

తెలుగులో కృష్ణ సరసన గాజుల కిష్టయ్య సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత అమర ప్రేమ,హేమా హేమీలు లాంటి సినిమాలు చేసింది. ఎందుకో జరీనా తెలుగు మీద దృష్టి పెట్టలేదు.. హిందీ, మలయాళ సినిమాలకు అంకితమయ్యి అటే ఉండిపోయింది. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే ఆదిత్య పంచోలీని వివాహమాడి కొన్నేళ్లు సినిమాలకు దూరమైంది. ఇక రక్తచరిత్ర సినిమాతో జరీనాను మరోసారి తెలుగుకు పరిచయం చేశాడు రామ్ గోపాల్ వర్మ. అలా తెలుగులో అడపాదడపా కనిపించిన జరీనాను చాల కాలం తరువాత శ్రీకాంత్ ఓదెల.. దసరా కోసం రంగంలోకి దింపాడు. అప్పటి నుంచి ఆమె తెలుగువారికి సుపరిచితంగా మారింది. తల్లి, బామ్మ పాత్రలకు టాలీవుడ్ డైరెక్టర్స్‌కి ఫస్ట్ ఛాయిస్‌గా మారింది. ద రాజాసాబ్ లో ప్రభాస్ నాన్నమ్మ పాత్రలో జరీనా ఒదిగిపోయింది. మహారాణి గంగా దేవిగా ఆమె నటనకు ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో కూడా చిరు తల్లిగా.. నయన్‌కి అత్తగారిగా ఆమె చెప్పే డైలాగ్స్.. ఆ హుందాతనం ఆకట్టు కుంది. ప్రస్తుతం అందరూ ఆమె నటనను ప్రశంసిస్తున్నారు. ముందు ముందు జరీనా తెలుగులో మరిన్ని సినిమాల్లో కనిపి స్తుంది అని చెప్పడంలో ఆశ్చర్యం లేదు.

# ఇదొక పర్ఫెక్ట్ పండుగ సినిమా..

- **ఎంత నవ్విస్తుందో.. అంతే భావోద్వేగం ఉంటుంది**
- **అనగనగా ఒక రాజు హీరో నవీన్ పొలిశెట్టి**

నవీన్ పొలిశెట్టి కథనాయకుడిగా నటించిన చిత్రం 'అనగనగా ఒక రాజు'. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. నూతన దర్శకుడు మారి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథనాయిక. జనవరి 14న థియేటర్లలోకి వస్తోంది. తాజాగా చిత్ర బృందం ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్‌ను నిర్వహించారు. నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ 'తెలుగువారికి సంక్రాంతి అనేది ప్రత్యేకమైన పండుగ. ఎన్ని బాధలున్నా అవన్నీ మర్చిపోయి మన వాళ్ళను కలుసుకొని సంతోషంగా ఉంటాం. ఒత్తిడిని పక్కన పెట్టి, పిండి వంటలు తింటూ, నలుగురితో నవ్వుకుంటూ చాలా సరదాగా ఉంటాం. అలాంటి ఎనర్జీనే 'అనగనగా ఒక రాజు'లో చూడబోతున్నారు. మన ఒత్తిడిని దూరం చేసి, హాయిగా నవ్వించేలా సినిమా ఉంటుంది. ట్రైలర్ కి మీ నుంచి వచ్చిన అద్భుతమైన స్పందన.. సినిమాపై మా నమ్మకాన్ని రెట్టింపు చేసింది. ట్రైలర్ లో ఉన్న జోక్స్ ని సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఒక పర్ఫెక్ట్ పండగ సినిమాలా ఉంది, ఒక ఫ్యామిలీ ఎంటర్టైనర్ లా ఉంది, చాలా చాలా బాగుంది అంటూ అన్ని వర్గాల నుంచి మంచి స్పందన లభించింది. ఇప్పటికే బుకింగ్స్ కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఓవర్సీస్ లో ప్రీ సేల్స్ తోనే నా గత చిత్రాల ఓపెనింగ్స్ ని దాటేసింది. మీరు ఈ సినిమాపై చూపుతున్న ఆసక్తికి తగ్గట్టుగానే.. మిమ్మల్ని అలరించేలా ఈ సినిమా ఉంటుంది' అన్నారు.

### స్పందన కోసం చూస్తున్నాం: మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి మాట్లాడుతూ మేమందరం ఎంతో కష్టపడి పని చేసి.. ఒక మంచి సినిమాతో మీ ముందుకు వస్తున్నాము. ఈ సినిమాపై మీ స్పందన కోసం మేము ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాము.మీరు ఈ సినిమా ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. సినిమా అంతా నవ్వుతూనే ఉంటారు. మీ కుటుంబంతో కలిసి సినిమా చూసి ఎంజాయ్ చేయండి. హాయిగా నవ్వుకుంటూ.. ఈ సంక్రాంతి పండుగను జరుపుకోండి' అన్నారు. దర్శకుడు మారి మాట్లాడుతూ 'సినిమా చాలా బాగా వచ్చింది. పర్ఫెక్ట్ ఫెస్టివల్ ఎంటర్టైనర్ ఇది. సంక్రాంతి అనేది తెలుగు ప్రజలకు ప్రత్యేకమైన పండుగ. సంక్రాంతి అనేది తెలుగువారికి ఒక ఎమోషన్. సంక్రాంతి కానుకగా మా సినిమా విడుదలవుతుండటం సంతోషంగా ఉంది. ఈ పండగకు మీ కుటుంబంతో కలిసి చూసి హాయిగా నవ్వుకునే క్లీన్ ఎంటర్టైనర్ ఇది. జనవరి 14న కుటుంబంతో కలిసి థియేటర్ కి వెళ్ళి.. మీ బాధలన్నీ మర్చిపోయి రెండున్నర గంటల పాటు మనస్ఫూర్తిగా నవ్వుకోండి. రాజు గారితో ఈ పండగను ఎంజాయ్ చేయండి." అన్నారు.

గోదావరి నేపథ్యంలో కథ: నాగవంశీ

సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ 'గోదావరి నేపథ్యంలో జరిగే ఒక అందమైన కథతో ఈ సినిమా రూపొందింది. నవీన్ శైలిలో చాలా సరదాగా సినిమా ఉంటుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే పొలిటికల్ సెటైర్ ఎపిసోడ్ కూడా ఇందులో ఉంటుంది. సినిమా ఎంత నవ్విస్తుందో.. అదే సమయంలో చివరిలో ఒక మంచి ఎమోషన్ కూడా ఉంటుంది. కామెడీ, ఎమోషన్, ఫైట్, పాటలు ఇలా అన్ని అంశాలతో తెరకెక్కిన పండగ సినిమా ఇది' అని తెలిపారు.

